తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :241 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 14 శనివారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 99484 62690

● మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కోర్టు ● పుష్ప అరెస్ట్.. 14 రోజుల రిమాండ్ ● గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు ● చంచల్‌గూడ జైలుకు తరలింపు ● హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ ● సోమవారం విచారిస్తామన్న హైకోర్టు ● పుష్ప అరెస్ట్‌పై పిటిషనర్ ఆందోళన ● కేసు ఉపసంహరించుకుంటానని వీడియో విడుదల

# అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట



హైదరాబాద్,డిసెంబర్ 13తెలుగు వెలుగు:



సినీ నటుడు అల్లు అర్జున్ వ్యవహారంలో రోజంతా హైడ్రామా నడిచింది. ఆయనను అరెస్ట్ చేయడం, చంచల్‌గూడ జైలుకు తరలించడం, వెంటనే హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం వంటివన్నీ చకచకా సాగిపోయాయి. అరెస్ట్ చేసి జైలుకు తరలించిన అనంతరం తెలంగాణ హైకోర్టులో అల్లు అర్జున్‌కు ఊరట లభించింది. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆయన అరెస్టయిన క్రమంలో అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం నాలుగు వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ ఏ11గా పేర్కొన్న పోలీసులు.. మధ్యాహ్నం 1.30కి అరెస్టు చేసినట్లు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. క్వాష్ పిటిషన్‌పై విచారణ అత్యవసరం కాదని.. సోమవారం వినాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టును కోరారు. అల్లు అర్జున్ అరెస్టయినందున బెయిల్ కోసం అవసరమైతే మరో పిటిషన్ వేసుకోవాలన్నారు.

వివరాలు 2లో

## రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

ఎందరో మహానుభావుల అనుభవసారం

నెహ్రూ పేరునే ఎన్నటికీ చెరిపేయలేరు

లోక్‌సభలో రాజ్యంగంపై చర్చలో ప్రియాంక

న్యూఢిల్లీ,డిసెంబర్13తెలుగు వెలుగు:



భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. జమిలిపైనా ప్రభుత్వం ముందుడుగు వేయడంతో వాడీవేడీగా చర్చ సాగింది. ఎందరో మహానుభావుల అనుభవ సారం మన రాజ్యాంగం అని అన్నారు. ఇందులో విపక్షాల తరఫున కాంగ్రెస్ నాయకురాలు

వివరాలు 2లో

## బంగ్లాదేశ్‌లో పరిస్థితులు దారుణం

మైనార్టీ హిందువుల రక్షణ బాద్యత యూనస్ ప్రభుత్వానిదే

లోక్‌సభకు వెల్లడించిన విదేశాంగ మంత్రి జైశంకర్

న్యూఢిల్లీ,డిసెంబర్13తెలుగు వెలుగు:



బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై జరుగుతున్న దాడులవ్యవహారంపై భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ లోక్‌సభలో ప్రసంగించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగంపై చర్చ జరగాలన్నది కాంగ్రెస్ సభ్యుల ప్రధాన డిమాండ్. ఈమేరకు అధికార ఎన్‌డీఏ, విపక్షాల మధ్య ఒప్పందం కుదరడంతో నేడు లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలు జరగనున్నాయి. కాగా రాజ్యసభలో ప్రతిపక్షాలు పెద్దఎత్తున చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ఛైర్మన్ ఎగువ సభను సోమవారానికి వాయిదా వేశారు. అయితే బంగ్లాదేశ్‌లోని పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని జైశంకర్ పేర్కొన్నారు. వీటిని నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈవిషయంపై ఇటీవల భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్

వివరాలు 2లో

## ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ ఆమోదం

హైదరాబాద్,డిసెంబర్ 13తెలుగు వెలుగు:



తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు.

వివరాలు 2లో

## అత్యంత శక్తిమంతమైన మహిళగా నిర్మలమ్మ

భారత్ నుంచి ముగ్గురు మహిళలకు చోటు

ఫోర్బ్ 2024 జాబితా విడుదల

న్యూఢిల్లీ,డిసెంబర్13తెలుగు వెలుగు:

వివరాలు 2లో



## జగదీప్ ధన్‌కడ్, మల్లికార్జున్‌ఖర్గేల మధ్య మాటల యుద్ధం

న్యూఢిల్లీ, డిసెంబర్ 13 తెలుగు వెలుగు:



వివరాలు 12లో

## నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణమే ఇవ్వండి

- ఏపీ నుండి వచ్చే రూ.408 కోట్లను ఇప్పించండి
- రూ. 2,547.07 కోట్ల రికవరీ ఆదేశాలు ఏకపక్షంగా ఉన్నాయి
- మరోసారి సమీక్షించి కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలి
- నిర్మలా సీతారామన్ ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని వినతి
- కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి వరుస భేటీలు
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ
- పెండింగ్ రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చ
- కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ,డిసెంబర్13తెలుగు వెలుగు:



వివరాలు 12లో

తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

### ప్రార్థనా స్థలాల చట్టంపై పదే పదే

# చర్చ ఎందుకు?

భారతదేశం లౌకిక దేశం. పౌరులు స్వేచ్ఛగా తమ మతాలను ఆచరించవచ్చు. మత స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడటం ప్రభుత్వాల విధి. అలాగే మతం ప్రాతిపదికన ప్రభుత్వాలు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకూడదు. ఇక, మత స్వేచ్ఛకు సంబంధించిన ఎన్నో చట్టాలు ఉన్నాయి. వాటిలో ప్రముఖమైనది ప్రార్థనా స్థలాల చట్టం. 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు అస్థిత్వంలో ఉన్న మతపరమైన కట్టడాలు. వాటి గుర్తింపు, స్వభావాన్ని, నిర్మాణాన్ని రక్షించేందుకు ఉద్దేశించిన చట్టం ఇది. మతపరమైన కట్టడాలు అంటే అవి దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారా లు...ఏవైనా కావచ్చు, 1947లో దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు వాటి స్వరూపం ఎలా ఉందో అలాగే కొనసాగించాలని ఈ చట్టం చెబుతోంది. అయోధ్యలో బాబ్రీ మసీదు స్థానంలో రామ మంది రం నిర్మించాలని బీజేపీ నాయకత్వంలో చేపట్టిన ఉద్యమం బలం పుంజుకోవడంతో కేంద్రంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 1991లో 'ది ప్లేస్ ఆఫ్ వర్షిప్ (స్పెషల్ ప్రొవిజన్స్)' చట్టం తీసుకొచ్చింది. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ దీనిని గట్టిగా వ్యతిరేకించింది. 1991లో అమల్లోకి వచ్చిన ఈ చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అనేక కేసులు దాఖలయ్యాయి. సర్వోన్నత న్యాయస్థానం ఇప్పుడు వాటిని విచారిస్తోంది. కాగా, మతపరమైన ప్రార్థనా స్థలాలను సర్వే చేయాలని కోరుతూ కొత్తగా దాఖలయ్యే పిటిషన్లను స్వీకరించరాదని, ప్రస్తుతం విచారణలో ఉన్న పిటిషన్లపై తాత్కాలిక

లేదా తుది ఉత్తర్వులు జారీ చేయరాదని దేశంలోని అన్ని కోర్టులను సుప్రీంకోర్టు తాజాగా ఆదేశించింది. ప్రార్థనా స్థలాల ప్రత్యేక నిబంధనల చట్టం, 1991 చెల్లుబాటుపై విచారణ జరిపి, తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు కోర్టులు సంయమనం పాటించాలని తెలిపింది. సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. దీంతో జ్ఞానవాపి, మథుర, సంభల్ సహా 10 మసీదులు, దర్గాలపై హిందూ పిటిషనర్లు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ నిలిచిపోయింది. వీటి మతపరమైన అసలు స్వభావాన్ని తెలుసుకునేందుకు సర్వే చేయాలని ఈ పిటిషనర్లు కోరుతున్నారు. సీజేఐ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 6 పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలను ఇచ్చింది. ప్రార్థనా స్థలాల ప్రత్యేక నిబంధనల చట్టం, 1991 నిబంధన లను సవాల్ చేస్తూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్ కూడా వీటిలో ఉంది. ఈ పిటిషన్లపై నాలుగు వారాల్లోగా స్పందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

ప్రార్థనా స్థలాల చట్టం1991 మీద దాఖలైన పిటిషన్ విషయంలో సుప్రీంకోర్టు చెప్పబోయే తీర్పు మీద దేశంలో ప్రస్తుతం వివాదంలో చిక్కుకున్న డజన్ల కొద్దీ ప్రార్థనాలయాల భవిష్యత్ ఆధారపడి ఉంది. ఇందులో ఎక్కువ భాగం కట్టడాలు ముస్లింలకు చెందినవి. వీటి మీద హిందూ సంస్థలు పిటిషన్లు దాఖలు చేశాయి. కోర్టు కేసుల్లో చిక్కుకున్న వాటిలో జ్ఞానవాపి, షాహి ఈద్గా, వారణాసి, మధురలోని రెండు వివాదాస్పద మసీదులు ఉన్నాయి. రెండు వారాల కిందట అజ్మీర్ దర్గా విషయంలో దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం రాజస్థాన్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అజ్మీర్‌లో ప్రతిరోజూ వేలమంది సందర్శించే 13వ శతాబ్దానికి చెందిన ఈ సూఫీ మందిరాన్ని హిందూ ఆలయం మీద నిర్మించారని కోర్టులో పిటిషన్ దాఖలైంది. నెల రోజుల కిందట ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ 16వ శతాబ్దానికి చెందిన మసీదులో సర్వే నిర్వహించాలని కోర్టు ఆదేశించడంతో హింస చెలరేగింది. ఇందులో నలుగురు మరణించారు. సర్వే నిర్వహించాలన్న కోర్టు నిర్ణయంపై ముస్లిం సంఘాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. కోర్టులు సర్వేకు ఆదేశాలు జారీ చేసినప్పుడల్లా ఉద్రిక్తతలు తలెత్తుతున్నాయి. జ్ఞానవాపి మసీదు విషయంలోనూ ఇదే జరిగింది. 17వ శతాబ్దంలో కాశీ విశ్వనాథుడి ఆలయాన్ని కూల్చివేసి మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు మసీదు నిర్మించారని హిందూ సంఘాలు ఆరోపించాయి. జ్ఞానవాపి మసీదులో సర్వే నిర్వహించాలన్న కోర్టు ఆదేశాలను ముస్లిం సంఘాలు వ్యతిరేకించాయి. ఇది 1991 ప్రార్థనా స్థలాల చట్టానికి విరుద్ధమనేది వారి వాదన. అయితే 2022లో సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ సర్వేను ఆపాలని చెప్పలేదు. 1947 ఆగస్టు 15నాటికి ఉన్నప్రార్థనాలయాల స్వభావాన్ని మార్చడానికి ప్రయత్నించనంత వరకు, వాటిపై దర్యాప్తును 1991 చట్టం నిరోధించలేదని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు. ఈ ఉత్తర్వులను అనేక మంది విమర్శించారు. వివిధ ఆరోపణల వల్ల స్థలాల చారిత్రక స్థితిని నిర్ణయించడం అనేది మతాల మధ్య ఘర్షణలను, హింసను రెచ్చగొట్టే అవకాశం ఉంది. ఒకవేళ ఈ చట్టాన్ని తొలగించినా లేక బలహీనపరిచినా అది ఇలాంటి అనేక పిటిషన్లకు గేట్లు తెరవడం లాంటిదేనని ప్రతిపక్ష నాయకులు, ముస్లిం సంఘాల నేతలు భావిస్తున్నారు. దీని వల్ల దేశంలో హిందువులు, ముస్లింల మధ్య మతపరమైన ఉద్రిక్తతలు చెలరేగే అవకాశం ఉందని అంటున్నారు.

# అల్లు అర్జున్‌కు హైకోర్టులో ఊరట

మొదటి పేజీ తరువాయి

క్వాష్ పిటిషన్‌లోనే మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు.'అల్లు అర్జున్ తన ప్రతి సినిమా విడుదల రోజున థియేటర్‌కు వెళ్తారు. థియేటర్ యాజమాన్యం, నిర్మాత పోలీసులకు సమాచారం ఇచ్చారు. అల్లు అర్జున్ రాత్రి 9.40కి సంధ్య థియేటర్‌కు వెళ్లి మొదటి అంతస్తులో కూర్చున్నారు. తొక్కిసలాటలో మరణించిన మహిళ కింద అంతస్తులో ఉన్నారు' అని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. మధ్యాహ్నం అడగ్గానే లంచ్ మోషన్‌కు అనుమతివ్వడం తప్పుడు సంకేతం ఇస్తుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. క్వాష్ పిటిషన్‌లో మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చా? లేదా? అనే అంశంపై వాదించాలని ఈ సందర్భంగా హైకోర్టు పీపీకి సూచించింది. థియేటర్‌కు వెళ్లొద్దని అల్లు అర్జున్‌కు పోలీసులు ముందుగానే సమాచారం ఇచ్చారని పీపీ కోర్టుకు తెలిపారు. భారీగా జనం ఉంటారని తెలిసినప్పటికీ అల్లు అర్జున్ వెళ్లారని వివరించారు. మధ్యంతర బెయిల్ ఇవ్వాలని క్వాష్ పిటిషన్‌లో ఎక్కడా కోరలేదని పీపీ వాదనలు వినిపించారు. క్వాష్ పిటిషన్‌పై అత్యవసర విచారణ అవసరం లేదని, సోమవారం విచారించాలని కోరారు. పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ తగిన భద్రత ఇవ్వలేదని అల్లు అర్జున్ న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. పోలీసులు కూడా భద్రత కన్నా అల్లు అర్జున్‌ను చూసేందుకే ఎక్కువ ఉత్సాహం చూపారని తెలిపారు. అల్లు అర్జున్ భద్రత సిబ్బంది తోయడంతోనే తొక్కిసలాట జరిగినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు దారుడి భార్య మరణించింది. కుమారుడు వెంటిలేటర్‌పై ఉన్నాడని పీపీ కోర్టుకు వివరించారు. అందుకే అల్లు అర్జున్‌కు ఎలాంటి ఊరట ఇవ్వొద్దని పీపీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 'ఎఫ్ఐఆర్‌ను పూర్తిగా కొట్టివేయాలని పిటిషన్ వేశాం. పిటిషన్‌పై విచారణ కొనసాగుతుండగానే అరెస్టు చేశారు. అందువల్ల ఈ పిటిషన్ ద్వారానే మధ్యంతర బెయిల్ ఇవ్వొచ్చని గతంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నందున మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. అర్ణబ్ గోస్వామి, మహారాష్ట్ర ప్రభుత్వం కేసులో బాంబే కోర్టు ఇచ్చిన తీర్పును ఉదహరించడంతో వాటి ఆధారంగా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జైలు సూపరింటెండెంట్ కు రూ.50వేల వ్యక్తిగత పూచీకత్తు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. కేసు దర్యాప్తును, సాక్షులను ప్రభావితం చేయవద్దని అల్లు అర్జున్‌ను ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. రెగ్యులర్ బెయిల్ కోసం నాంపల్లి కోర్టును సంప్రదించాలని సూచించింది. అంతకుముందు తొక్కిసలాట ఘటనలో అరెస్టయిన అల్లు అర్జున్‌కి బిగ్‌షాక్ తగలింది. ఆయన్ను 14 రోజుల రిమాండ్‌కు తరలించాలని నాంపల్లి కోర్టు న్యాయమూర్తి ఆదేశాలు జారీచేశారు. దీంతో అతడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. బన్నీ రావటం వల్లే తొక్కిసలాట ఘటన జరిగిందనీ, అందుకే ఆయన్ను అరెస్టుచేశామని పోలీసులు కోర్టుకు నివేదించారు. పోలీసుల వాదనతో ఏకీభవించిన న్యాయమూర్తి అర్జునుకి రిమాండ్ విధించారు. అనంతరం చంచల్‌గూడ జైలుకు తరలించారు. చిక్కడపల్లి పోలీసులు శుక్రవారం నాడు ఆయన ఇంటి వద్ద అరెస్ట్ చేశారు. పుష్ప-2 విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. అరెస్టు చేయడానికి తన ఇంటికి వచ్చిన పోలీసులకు అల్లు అర్జున్ సహకరించి స్టేషన్‌కు వచ్చారు. ఇప్పటికే సంధ్య థియేటర్ యజమానితోపాటు అక్కడ సెక్యూరిటీ వారిని కూడా పోలీసులు అరెస్ట్‌చేశారు. వైద్య పరీక్షల కోసం అల్లు అర్జున్ ను ఉస్మానియా ఆసుపత్రికి తీసుకుకెళ్లారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అరెస్టయిన అల్లు అర్జున్‌కు వైద్య పరీక్షలు ముగిశాయి. అనంతరం ఆయన్ను పోలీసులు నాంపల్లి క్రిమినల్ కోర్టులో హాజరు పరిచేందుకు తరలించారు. గాంధీ ఆస్పత్రిలో అల్లు అర్జున్‌కు బీపీ, షుగర్ పరీక్షలతో పాటు, కొవిడ్-19 టెస్ట్ కూడా చేసినట్లు ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ సునీల్ తెలిపారు. అన్ని పరీక్షల్లో ఆయనకు సాధారణ ఫలితాలు వచ్చాయని వెల్లడించారు. ఈసీజీ పరీక్షలు కూడా నిర్వహించామని, భద్రతా కారణాల రీత్యా ఆయనను సూపరింటెండెంట్ కార్యాలయంలో వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పోలీసులు ఆయన్ను నాంపల్లి క్రిమినల్ కోర్టుకు తరలించారు. అరెస్ట్ అంశంలో చట్టప్రకారం ముందుకెళు తున్నామని పోలీసులు తెలిపారు. వైద్య పరీక్షల సందర్భంగా గాంధీ ఆస్పత్రికి వచ్చిన అల్లు అర్జున్‌ను చూసేందుకు ఆయన అభిమానులు, రోగులకు సహాయంగా వచ్చిన వారి బంధువులు ఎగబడ్డారు. ఫొటోలు, వీడియోలు తీస్తూ కనిపించారు. ఆస్పత్రి సిబ్బంది కూడా అల్లు అర్జున్‌ను ఫొటోలు తీసేందుకు ఆసక్తి చూపారు. అనంతరం నాంపల్లి కోర్టుకు హాజరుపర్చారు. అల్లు అర్జున్‌పై పలు సెక్షన్లలో కేసు నమోదైంది. దీంతో ఆయన తరఫు న్యాయవాది హైకోర్టుని ఆశ్రయించారు. పుష్ప 2 ప్రీమియర్ షోలు ఈనెల 4న రాత్రి 9.30 గంటలకు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని సంధ్య థియేటర్ వద్దకు అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. సరిగ్గా అదే సమయంలో అల్లు అర్జున్ తన సతీమణి స్నేహతో కలిసి థియేటర్‌కు వచ్చారు. థియేటర్ యాజమాన్యం ముందస్తుగా ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోలేదు. ఎంట్రీ, ఎగ్జిట్‌లో ఎలాంటి సెక్యూరిటీ ఏర్పాట్లు చేయలేదు. కాగా, బన్నీ రాకతో అక్కడ ఒక్కసారిగా సంభవించిన తొక్కిసలాటలో రేవతి (36) అనే మహిళ అక్కడికక్కడే మరణించగా, ఆమె కుమారుడు శ్రీతేజ గాయపడి, ఇప్పటికీ చికిత్స పొందుతున్నారు. ఇదిలావుంటే థియేటర్ వద్ద సంభవించిన తొక్కిసలాటకు గానీ, రేవతి మృతికి గానీ అల్లు అర్జున్‌కు సంబంధం లేదనీ, మృతురాలి భర్త భాస్కర్ మీడియాకు వెల్లడించారు. తమ కేసును ఉపసంహరించుకుంటున్నట్లుగా ప్రకటించారు. అయితే, కేసు నమోదుచేసి అరెస్ట్ చేశామని హైదరాబాద్ సిపి సివి ఆనంద్ వెల్లడించారు. అయితే ఈ కేసులో సినీ నటుడు అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని కోరుతూ బన్ని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం ఆయన్ను అదుపులోకి తీసుకున్న కొద్దిసేపటికే అల్లు అర్జున్ తరఫు న్యాయవాది దీనిని అత్యవసర పిటిషన్‌గా విచారించాలని న్యాయస్థానాన్ని కోరారు. 'అత్యవసర పిటిషన్‌ను ఉదయం 10.30 గంటలకే మెన్షన్ చేయాలి కదా' అని ఈ సందర్భంగా కోర్టు ప్రశ్నించింది. బుధవారం రోజు పిటిషన్ ఫైల్ చేశామని, క్వాష్ పిటిషన్‌ను వేసినట్లు పోలీసుల దృష్టికి కూడా తీసుకెళ్లామని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్ రెడ్డి కోర్టు దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం ఈ పిటిషన్‌ను సోమవారం విచారిస్తామని చెప్పింది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా లంచ్ మోషన్ పిటిషన్‌గా స్వీకరించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరారు. బుధవారం పిటిషన్ దాఖలు చేసి, నెంబర్ అయినా.. కోర్టు సిబ్బంది బిజీగా ఉండడం వల్ల లిస్టులోకి రాకపోయి ఉండొచ్చని వివరించారు. మధ్యాహ్నం 1.30 గంటలకు లంచ్ మోషన్ పిటిషన్ విచారించాలనడం సరైనది కాదని ఈ సందర్భంగా ప్రభుత్వ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. సోమవారం వరకూ ఈ కేసులో ఎలాంటి చర్యలు తీసుకోకుండా పోలీసులను ఆదేశించాలని అల్లు అర్జున్ తరఫు న్యాయవాది నిరంజన్‌రెడ్డి కోర్టును కోరారు. అయితే, పోలీసుల నుంచి వివరాలు సేకరించిన తర్వాతే కోర్టుకు సమాచారం ఇస్తానని ప్రభుత్వ న్యాయవాది.. న్యాయస్థానానికి తెలిపారు. అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. దీంతో న్యాయస్థానం బన్ని పిటిషన్‌పై విచారణను సాయంత్రం 4 గంటలకు వాయిదా వేసింది. ఇదిలావుంటే సినీ నటుడు అల్లు అర్జున్‌పై నమోదైన కేసు మరో మలుపు తిరిగింది. తొక్కిసలాట ఘటనలో మృతిచెందిన రేవతి భర్త భాస్కర్ స్పందించారు. ఈ కేసును విత్ డ్రా చేసుకుంటానని తెలిపారు. అల్లు అర్జున్‌ను విడుదల చేయాలని కోరారు. ఈ ఘటనతో ఆయనకు సంబంధం లేదని పేర్కొన్నారు. 'నా కుమారుడు 'పుష్ప 2' సినిమా చూస్తానంటే సంధ్య థియేటర్‌కు తీసుకెళ్లా. ఇందులో అల్లు అర్జున్ తప్పేం లేదు. ఆయన్ను అరెస్టు చేయనున్నట్టు పోలీసులు నాకు సమాచారం ఇవ్వలేదు. ఆస్పత్రిలో ఉన్న నేను ఫోన్‌లో అరెస్టు వార్త చూశా. కేసు విత్‌డ్రా చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నా' అని భాస్కర్ ఓ వీడియోలో పేర్కొన్నారు.

### ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై

# అవినీతి ఆరోపణలు

మొదటి పేజీ తరువాయి

దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆయనను విచారించేందుకు సన్నద్ధం అవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా గతేడాది ఫిబ్రవరిలో ఫార్ములా ఈ-కారు రేస్ జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఫార్ములా ఈ-కారు రేసు నిధుల కేటాయింపులలో భారీ అవినీతి జరిగినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సంస్థ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటికే ఉన్న ఇద్దరు పురపాలక శాఖ అధికారులతో పాటు అప్పట్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఇద్దరు అధికారులపై విచారణకు అనుమతించింది. అలాగే ప్రజాప్రతినిధిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు కోసం అనుమతి ఇవ్వాలని గవర్నర్‌ను కోరింది. దీనిపై న్యాయ సలహా మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేటీఆర్‌ను విచారించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

### రాజ్యాంగం అంటే

# సంఘ్ బుక్ కాదు

మొదటి పేజీ తరువాయి

ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారంభించారు. ఎంపీగా ఇటీవలే పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఆమె.. లోక్‌సభలో ప్రసంగం చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార భాజపా, ఆరెస్సెస్‌పై విమర్శలు చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదని ఆర్ఎస్ఎస్‌ను ఉద్దేశించి దుయ్యబట్టారు. భాజపా ఎల్లప్పుడూ గతం గురించే మాట్లాడుతుంది. కానీ, దేశ ప్రగతి కోసం ఇప్పుడేం చేస్తున్నారో వారు మాట్లాడాలన్నారు. దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమా? నెహ్రూ పేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాల నుంచి తొలగించగలరేమో.. కానీ, స్వతంత్య్ర పోరాటంలో, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరు' అని ప్రియాంక కౌంటర్ ఇచ్చారు.. ఈ సందర్భంగా 2017లో జరిగిన ఉన్నావ్ అత్యాచార ఘటనను ఆమె ప్రస్తావించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఈ సందర్భంగా అదానీ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. 'ఒక్కరిని కాపాడటం కోసం 142 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారు. సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే ఇస్తున్నారు' అని మండిపడ్డారు. ప్రజల తరఫున పోరాడే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసి విపక్ష నేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఇతర దేశాలతో పోలిస్తే మన స్వాతంత్య్ర పోరాటం ప్రత్యేకమైనది. సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాడాం. మన స్వాతంత్య్ర ఉద్యమం ప్రజాస్వామ్య గళం. దాన్నుంచి ఉద్భవించినదే రాజ్యాంగం. ఇది కేవలం డాక్యుమెంట్ కాదు.. అంబేడ్కర్, మౌలానా ఆజాద్, రాజగోపాలచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్ల పాటు తమ జీవితాలను అంకితం చేసి దీన్ని రూపొందించారు. ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు కల్పించింది. ఇది దేశ ప్రజలను కాపాడే 'సురక్షా కవచం'లా ఉంది. అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. గత పదేళ్లలో ఈ రక్షణ కవచాన్ని బలహీనపర్చింది. లేట్రల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చర్యలతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించింది. అది జరగకపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గింది. ఇది సంవిధాన్.. సంఘ్ రూల్ బుక్ కాదు' అని కాంగ్రెస్ ఎంపీ దుయ్యబట్టారు. కులగణన జరగాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు.

# బంగ్లాదేశ్‌లో పరిస్థితులు దారుణం

మొదటి పేజీ తరువాయి

మిస్రీ బంగ్లాదేశ్‌కు వెళ్లి అక్కడి నేతలతో చర్చలు జరిపారన్నారు. మరోవైపు పాకిస్థాన్, భారత్‌కు మధ్య సత్సంబంధాలు నెలకొనాలంటే ఆ దేశంలో ఉగ్రవాదం పూర్తిగా నశించిపోవాలని.. అప్పుడే భారత్ పాక్‌తో చర్చలకు ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనార్టీలపై దాడులు తీవ్ర పరిస్థితులకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో బంగ్లాదేశ్ ఇద్దరు దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించింది. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వారిద్దరూ ఢాకా నుంచి పని చేయాలని సూచించినట్లు సమాచారం. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగినట్లైంది. కాగా షేక్ హసీనా రాజీనామా అనంతరం ఆగస్టు 5 నుంచి అక్టోబరు 22 మధ్యకాలంలో మైనారిటీలపై 88 మతపరమైన హింసాత్మక ఘటనలు జరిగినట్లు ఇటీవల బంగ్లాదేశ్ ప్రభుత్వం ఓ నివేదికలో వెల్లడించింది. బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై వైట్‌హౌస్ స్పందిస్తూ.. బంగ్లాలోని పరిస్థితులను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నిశితంగా పరిశీలిస్తున్నారని పేర్కొంది. అక్కడి హిందువులు, మైనారిటీలకు భద్రత కల్పించాలని ఇప్పటికే ఆ దేశ నాయకులకు స్పష్టం చేశామని వైట్‌హౌస్ ప్రతినిధి జాన్ కిర్బీ వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపరిచేందుకు తాత్కాలిక ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.

### అత్యంత శక్తిమంతమైన

# మహిళగా నిర్మలమ్మ

మొదటి పేజీ తరువాయి

ఫోర్బ్స్ 2024 సంవత్సరానికిగాను విడుదల చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితాలో భారత్ నుంచి ముగ్గురు మహిళలకు చోటు దక్కింది. వారిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అగ్రస్థానం సంపాదించుకున్నారు. వాస్తవానికి ఫోర్బ్స్ జాబితాలో నిర్మలా సీతారామన్ ఉండడం వరుసగా ఇది ఆరోసారి కావడం గమనార్హం. ఫోర్బ్స్ - ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ 28వ స్థానంలో నిలిచారు. గతేడాది ఆమె 32వ స్థానంలో ఉండగా, ఇప్పుడు మరో నాలుగు స్థానాలు ఎగబాకడం విశేషం. ఇక, భారత్ నుంచి హెచ్‌సీఎల్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా ఈ జాబితాలో 81వ స్థానం దక్కించుకున్నారు. గతేడాది ఈమె 60వ స్థానంలో ఉన్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజూందర్ షా తాజా జాబితాలో 82వ స్థానంలో నిలిచారు. గతేడాది కూడా ఆమె ఫోర్బ్స్ శక్తిమంతమైన మహిళగా చోటు దక్కించుకున్నారు. ఫోర్బ్స్ జాబితాలో యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ దెర్ లెయెన్ మరోసారి అగ్రస్థానం దక్కించుకున్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధిపతి క్రిస్టినా లగార్డ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని రెండు, మూడు స్థానాలను సొంతం చేసుకున్నారు. బిల్‌గేట్స్ మాజీ భార్య మిలిందా ఫ్రెంచ్ గేట్స్ (8వ స్థానం), అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ మాజీ సతీమణి మెకంజీ స్కాట్ (9వ స్థానం), ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్ (23 వ స్థానం) లాంటివారు ఈ జాబితాలో ఉన్నారు. ఇండియాలో తొలి, పూర్తిస్థాయి ఆర్థికమంత్రి అయిన నిర్మలా సీతారామన్, రాజకీయాల్లోకి రాకముందు బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్, బీబీసీ వరల్డ్ సర్వీస్‌లలో కీలక పదవులు నిర్వర్తించారు. హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు శివ్‌నాడార్ కుమార్తె రోష్నీ నాడార్ మల్హోత్రా. జులై 2020లో హెచ్‌సీఎల్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వ్యూహాత్మక నిర్ణయాలతో కంపెనీని అగ్ర పథంలో నడిపిస్తున్నారని ఫోర్బ్స్ తెలిపింది. 1978లో కిరణ్ మజూందర్ షా బయోకాన్‌ను నెలకొల్పారు. ఆ తర్వాత కాలంలో ఆమె భారత్‌లో అత్యంత సంపన్న మహిళల్లో ఒకరుగా ఎదిగారు. బయోకాన్‌కు మలేషియాలోని జొహెర్‌లో ఆసియాలోనే అతిపెద్ద ఇన్సులిన్ పరిశ్రమ ఉంది.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి.

## మేనేజింగ్ డైరెక్టర్ వి పి గౌతమ్

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి ,డిసెంబర్ 13:- ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు తమ స్వంత గృహాలు కల్పించడంలో ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను నిజమైన లబ్ధిదారులకు గుర్తించి పారదర్శకంగా ఇందిర మహిళలను అందజేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి పి గౌతమ్ , జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు స్పష్టం చేశారు. శు క్రవారం సంగారెడ్డి పట్టణంలోని చాకలిబస్తీ ,శివాజీ నగర్, మంజీరా నగర్ కాలనీలో మేనేజింగ్ డైరెక్టర్ వి పి గౌతమ్ , జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ,మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు . వారు స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి పి గౌతమ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ గృహ ప్రణాళికలలో నిజమైన లబ్ధిదారులను నిర్ధారించడమే ఈ పర్యటన ఉద్దేశం అన్నారు . పారదర్శకంగా అర్హులైన నిరుపేదల కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందన్నారు . దరఖాస్తుదారుల నివాస ప్రాంతాలను సందర్శించి వారి ఆర్థిక స్థితి ,కుటుంబ పరిస్థితులు వంటి వివరాలు నేరుగా అడిగి తెలుసుకున్నారు . ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఇళ్ల కోసం దరఖాస్తు చేసిన వారు తమ సమస్యలను నేరుగా ఉన్నతాధికారులకు చెప్పే అవకాశం లభించిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రజలతో నేరుగా సమావేశమవడం ద్వారా వారి



సమస్యలు, అభ్యర్థనలు అధికారికంగా నమోదు చేయగలుగుతున్నాం. అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటాంమని పేర్కొన్నారు . ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా వివరాలను సేకరించి, ఆన్లైన్ లో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపాలిటీ పరిధిలో వార్డు అధికారిని, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చన్నారు. ఈ అదనపు కల్లెక్టర్ చంద్రశేఖర్ ,ట్రైనీ కలెక్టర్ మనోజ్ , గృహనిర్మాణ సంస్థ జిల్లా మేనేజర్ పుష్ప లత , తహసీల్దార్ దేవదాస్ , గృహనిర్మాణ సంస్థ డి ఈ లు, ఏ ఈ లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి హరిష్ రావును కలిసిన టీపీయుఎస్ నాయకులు

**(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

కంది మండల్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని తెలంగాణా ప్రయివేట్ ఉద్యోగుల సంఘం నాయకులు కలవడం జరిగింది దాదాపు 45 నిముషాలు స్థానికులకు 75% రిజర్వేషన్ గురుంచి చర్చించి,కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టింది,చట్టం చేస్తాం అని చెప్పిన హామిని హరీష్ రావుకు తెలియజేయడం జరిగింది,అసంబ్లీలో తప్పకుండ మాట్లాడుతా మీరు పోరాటం ఆపొద్దు నేనున్న అని హరీష్ రావు టీపియుఎస్ అధ్యక్షులు సామా వెంకట్ రెడ్డికి భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణా ప్రయివేట్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపకులు సామా వెంకట్ రెడ్డి,సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్, సుధాకర్ నాయక్,సంఘం నాయకులు గన్ శ్యాం తదితరులు పాల్గొన్నారు



# మంత్రి తుమ్మల ని కలసిన యూత్ ప్రెసిడెంట్ వేముల నరేష్.....

**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 13( తెలుగు వెలుగు ప్రతినిధి)**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తొలి యూత్ మండల అధ్యక్షులు వేముల నరేష్ ఎన్నిక కావడంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని మరియు శాసనసభ్యులు జారే ఆదినారాయణ నీ ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి మండల అభివృద్ధికి సహకరించి అభివృద్ధి చేయాలని కోరారు.యూత్ కోసం నరేష్ పని చేసి యూత్ లోకి కాంగ్రెస్ పార్టీని తీసుకుపోయి భావితరాలకు ఒక ఆదర్శ నాయికుడు గా నిలవాలని తుమ్మల నరేష్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వనమా గాంధీ ,వేముల నారాయణ ,లాలయ్య ,ఇనుగంటి ప్రసాద్ , మైనార్టీ నాయకులు అహ్మద్, నందిగామ రమేష్, భరత్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.



# బాంబ్ డిస్పోజల్ టీం రీ-ఆర్గనైజేషన్, బిడి టీంలో చేరిన కొత్త కానిస్టేబుల్ లకు శిక్షణ తరగతులు.

**విఐపి సెక్యూరిటీ కి సంబంధించి అన్నిరకాల విధులు తెలిసి ఉండాలి.**

**వజ్రా వాహనం సేవలను వినియోగించకోవాలి: జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**

**(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

ఎఆర్ హెడ్ క్వార్టర్స్ నందు కొత్తగా నియామకమైన ఎఆర్ సిబ్బందితో బాంబ్ డిస్పోజల్ టీంను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్ గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. బాంబ్ డిస్పోజల్ టీం నందు విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని రకాల సెక్యూరిటీ విధుల గురించి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, సిబ్బంది ప్రతి ఒక్కరూ అన్ని రకాల విధుల గురించి తెలుసుకొని ఉండాలని అన్నారు. విఐపి ఎలాంటి కార్యకలాపాలను చేయాలన్నా ముందస్తుగా బాంబ్ డిస్పోజల్ టీం విఐపి వెళ్ళే మార్గాని, ప్రసంగించవలసిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతనే విఐపి కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని, అంతటి ప్రాధాన్యత కలిగిన విధులు నిర్వహించే బి.డి టీం సిబ్బంది అన్ని రకాల భద్రతపరమైన విధులను గురించి తెలుసుకోవలసిన అవసరం ఎంతగానో ఉందని అన్నారు. విఐపి వద్దకు వెళ్ళే ప్రతి వ్యక్తిని ఏవిధంగా చెక్ చేయాలని, చెక్కింగ్ కు వినియోగించే పరికరాల గురించి క్లుప్తంగా వివరించడం జరుగతుంది అన్నారు. అదే విధంగా వజ్రా వాహనాన్ని ఎలాంటి సందర్భాలలో వినియోగించాలి, వజ్రా వాహణాన్ని ఉపయోగించి స్మోక్ గ్రనేట్స్, రబ్బరు బుల్లెట్స్ ఏ విధంగా ఫైర్ చేయాలని ఎస్పీ గారు స్వయంగా ఫైర్ చేసి చూపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు రామరావ్, రాజశేఖర్ రెడ్డి, డానియోల్, ఆర్ఎస్ఐ మురళిదర్, ట్రైనర్ నారాయణ్ రావ్ బాంబ్ డిస్పోజల్ టీం సిబ్బంది తదితరులు ఉన్నారు.



# వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన మంత్రి సీతక్క

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 13**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మరియు పంచాయతీరాజ్ శాఖ మరియు గిరిజన శాఖ మంత్రి ధనసరి అనసూయ అలియాస్ సీతక్క ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వము కొనుగోలు చేస్తుందని దానికి బోనస్ రూపంలో డబ్బులు ఇచ్చి రైతులను ఆదుకుంటుందని తెలిపారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీతో వడ్డీ లేని రుణాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్నటువంటి మహిళలకు అనేక సంక్షేమ పథకాలలో మహిళలకు వ్యాపారం రంగాలలో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. అటవీ ప్రాంతంలో మదించే పదార్థాలతోని అనేక రకాల ఉత్పత్తులను తయారు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విట్టల్ కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కుచారి హరిరావు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ డి పి ఆర్ ఓ విజయలక్ష్మి ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్. ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజు రసత్యం వైస్ చైర్మన్ కావాలి సంతోష్ మున్సిపల్ కమిషనర్ టి మనోహర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ కడార్ల గంగ నరసయ్య. మైసశ్రీనివాస్. పరిమి సురేష్. షౌకత్ పాషా సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినిలు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి.

**మండల విద్యాధికారి ఎన్.శంకర్ సదాశివపేట్ మండలం.**

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

ఈరోజు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సదాశివపేట లో విద్యార్థులకు జన్య ఫౌండేషన్ గ్రాండ్ ఫార్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్, గణిత విభాగాలలో రంగోలి కాంపిటీషన్, మరియూ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు మండల విద్యాధికారి %చీ% శంకర్ చేతులమీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థినులు సాంకేతికంగా, మానసికంగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించే విధంగా మ్యాథ్స్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు దోహదపడతాయని తెలియజేశారు. సైన్స్ మరియు గణిత ఎగ్జిబిషన్ కార్యక్రమంలో ఉపయోగించిన %ఖూవీ ూాఔజూూ ,చీూజూూ% తో తయారు చేసిన విద్యార్థులకు మండల విద్యాధికారి అభినందనలు తెలియజేశారు టిఎల్ఎం మెటీరియల్ సప్లై చేసిన జన్య ఫౌండేషన్ గ్రాండ్ ఫార్మ సంస్థ వారికి మండల విద్యాధికారి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జయసుధ, జన్య ఫౌండేషన్ కోఆర్డినేటర్ రమణ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.







# నిరుపేదల వైద్యానికి సర్కార్ ఆసరా

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 13**

ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రులలో ఖరీదైన వైద్యం పొందే నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రభుత్వం అందించే సహాయం ఆసరానిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శుక్రవారం మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు...ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి వైద్యం పొందలేని వారు అవసరమైన సమయంలో సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఆడపిల్లల పెళ్లిళ్లు చేయడం గుదిబండగా మారిన తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి.షాదీ ముబారక్ ద్వారా అందజేస్తున్న సహాయం మేలు చేకూరుస్తున్నదని ఆయన చెప్పారు. మండలంలోని 53 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద 14.10 లక్షల రూపాయల సహాయం అందజేయడమే కాకుండా 63 మందికి కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ కింద 63.07 లక్షల రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీవీ వరలక్ష్మి, తహశీల్దార్ రాజేశ్వరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, పడాల శంకరయ్య, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, మహేందర్, సహదేవ్, గసికంటి సంపత్, బాబురావు, గొల్లెన కొమురయ్య , మాషం రామకృష్ణ , తాళ్ల నరేశ్, కనకం అశోక్, కోంద్ర సురేష్, ముక్కెర సతీష్, మడుపు ప్రేమ్ కుమార్, నల్ల శ్రీనివాస్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**, సంగారెడ్డి, డిసెంబర్ 13 :-తెలుగు వెలుగు ప్రతినిధి**



సంగారెడ్డి జిల్లా లోని గురుకుల హాస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై వివిధ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ, కెజిబివి, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో ఈ నెల 14వ తేదీన జిల్లాలోని 146 వసతి గృహాల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచిందన్నారు. అదేవిధంగా 16 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200% పెంచిందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. విద్యార్థుల తల్లులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారి సమక్షంలో వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించాలన్నారు. ప్రజా ప్రతినిధులను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించాలని సూచించారు.వంట శాలలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు కార్యక్రమ ప్రత్యేక అధికారులుగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రిన్సిపాల్స్ పిల్లల తల్లి తండ్రులకు సమాచారం ఇచ్చి ఆహ్వానించాలని ఆదేశించారు. ప్రముఖులు వస్తారని లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. భోజనం క్వాలిటీ, క్వాంటిటీ పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లులకు వారి పిల్లల ఆహార అలవాట్లపై అవగాహన కల్పించడం, పౌష్టికాహారంపై శ్రద్ధ పెంచడం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. అందుకే ఈ పండుగను పాఠశాలలలోనే కాకుండా విద్యార్థుల కుటుంబ సభ్యులు కూడా సంతోషంగా పాల్గొనేలా నిర్వహించాలని సూచించారు. ఏమి మెనూ ఇస్తున్నామో తల్లితండ్రులకు తెలియాలని, ఆ క్రమంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గురుకుల హాస్టల్ విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడి ఓ లు, సంబంధిత శాఖల అధికారులు వున్నారు.

# చెత్త బుట్టలను సద్వినియోగం చేసుకోవాలి.

## మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్.

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )

శుక్రవారం నాడు వార్డు నెంబర్ 16 గొల్ల కేరిలోని పద్మశాలి భవన్ ఆవరణలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ఆధ్వర్యంలో తడి చెత్త పొడి చెత్త బుట్టలు వార్డులోని ప్రజలందరికీ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చింత గోపాల్ మాట్లాడుతూ చెత్తబుట్టలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరు డబ్బాలో వేసి మున్సిపల్ కార్మికులకు ప్రజలు సహకరించాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లకు సర్వే సంబంధించి అర్హులందరూ నమోదు చేసుకోవాలని వార్డు ప్రజలందరికీ సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ నర్సింలు, అఫ్జల్, ఆర్ పి రమాదేవి, కొత్త గొల్ల సోమశేఖర్, సున్నం రాములు, గుణాల ప్రవీణ, డాకూరి అశోక్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, నాయుడు స్వామి, చంద్రయ్య, కుమ్మరి సురేష్, కుమ్మరి శివయ్య, నరసింహులు, ఎజాజ్, సలీం తదితరులు పాల్గొన్నారు.



# ఏతుల రేవంత్ రెడ్డి. .. చెప్పుడు ఎక్కువ చేసుడు తక్కువ

## చింత ప్రభాకర్ సంగారెడ్డి ఎమ్మెల్యే

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి

తప్పు సీఎం రేవంత్ రెడ్డిది శిక్ష మాత్రం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు అనుభవిస్తున్నారని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు ఆరోపించారు....

సంగారెడ్డి కలెక్టరేట్ పక్కన సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు పాల్గొని వారికి మద్దతు తెలిపారు...

చింత ప్రభాకర్ గారి కామెంట్స్ ..

ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి అడ్డగోలు హామీలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారు. ..2023 సెప్టెంబర్13న వరంగల్ లో నిర్వహించిన దీక్షా శిబిరానికి అప్పటి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి హాజరై మద్దతు తెలపడంతో పాటు, తాము అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాదైనా సమగ్ర శిక్ష అభియాన్ సమస్యలు పరిష్కరించడం లేదు...ఐక్యంలో రాసున్న %హజ% ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలి. ..చిత్త చిత్తుగా ఓడించాలి. .. రేవంత్ రెడ్డి చెప్పిన్న అబద్ధాలకు తగిన మూల్యం చెల్లించక తప్పదు. ...అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం గతంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలి. ...ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే ప్రభుత్వం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రోడ్డున పడేసేరని ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...ఏతుల రేవంత్ రెడ్డి గా మేము సమర్దిస్తాం. ..చెప్పుడు ఎక్కువ చేసుడు తక్కువ. ..సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, వారికి ఇచ్చిన హామీలు అమలు చేసేంత వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తాం...కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ విజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కంది మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఎర్రోళ్ల చిన్న, శ్రవణ్ రెడ్డి, విఠల్, జీవ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ...



# ఇందిరమ్మ ఇళ్ల యాప్ సర్వే పనులు పకడ్బందీగా నిర్వహించాలి

## : శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

శంకర్‌పల్లి మున్సిపల్ డిసెంబర్ 13 తెలుగు వెలుగు



ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజా పాలన అప్లికేషన్స్ లలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు అప్లై చేసుకున్న 3944 అర్జులను గుర్తించి మొబైల్ యాప్ ద్వారా ఎంట్రీ చేసుకోవాలని వార్డు ఆఫీసర్లకు, బిల్ కలెక్టర్లకు, మున్సిపల్ సిబ్బందికి కమిషనర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సమాచారం కొరకు మున్సిపల్ కార్యాలయ వార్డ్ ఆఫీసర్ వీరకుమార్, బిల్ కలెక్టర్ సోహెల్ లను సంప్రదించాలన్నారు. పట్టణ ప్రజలు సంబంధిత అధికారులకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.



# మూతపడిన సర్కారు బడులు ప్రారంభమయ్యేనా

జనుంపల్లి,చిన్నగుమ్మడం, గుమ్మడంతాండ బడుల మూత

తెలుగు వెలుగు పెద్దేరు

రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా దృష్టి సారించిందని, ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడతామని 2024-25 నూతన విద్యా సంవత్సరంలో మూతపడిన బడులను తెరిపించేందుకు క్షేత్రస్థాయిలో జాబితా సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించింది మూతపడిన పాఠశాలలు ప్రారంభంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి పంచాయతీలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని,కొత్త పంచాయతీలు కూడా ఉండేలా ప్రభుత్వం దృష్టి సారించిందని అధికారులు చెప్పారు,మూత పడిన ఏ ఒక్క పాఠశాలను కూడా తిరిగి ప్రారంభించలేదు. గుడి బడి ఈ రెండు లేని ఊరు అసలు ఉండదేమోఅనుకుంటా. కనీసం ఊహించుకోవడానికి కూడా ఇబ్బందిగా ఉంది కదా. కానీ ఈ ఊళ్లలో ఉన్న సర్కారు బడిలు మాత్రం దాదాపుగా మూతపడినట్లేనా బడికి ఊరికి దూరం కావడంతో కొందరు పిల్లలు బడికి పంపడం మానేశారు దీంతో రాను రాను తగ్గుతూ వచ్చింది దీంతో ఆ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై మరో చోటుకు వెళ్లడం ఇంకేముంది పాఠాలు చెప్పేవారు కూడా లేకుండా పోయారు.దీంతో మెల్లిమెల్లిగా బడులకు తాళాలు పడ్డాయి. పైసలున్నోళ్లకు పక్క ఊరు చదువుకుంటున్నారు పైసల్ లేనోళ్ల మాత్రం కొందరు పక్క ఊళ్లో ప్రభుత్వ పాఠశాలకు పోతున్నారని మరికొందరేమో బడి చదువులన్ని మానేశారని ఆరోపణలు..

వినబడుతున్నాయి పెద్దేరు మండలంలో జనుంపల్లి,చిన్నగుమ్మడం, గుమ్మడం తండాలో మూత పడిన సర్కారు బడులు తిరిగి ప్రారంభమయ్యేనా.. ఠిప్పాయపల్లి పాఠశాలలో ఒక్క విద్యార్థి ఒక ఉపాధ్యాయుడు ఇక్కడిన్ని గ్రామంలో ఒక ఉపాధ్యాయురాలు ఇద్దరు విద్యార్థులు చూస్తుంటే పాఠశాల విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో మరెన్నో





ప్రభుత్వ పాఠశాలలో మూత పడవచ్చని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెద్దేరు మండలం జనుంపల్లి చిన్న గుమ్మడం గుమ్మడం తాండ విద్యార్థులు బడికి రాకపోవటంతో బడిని మూసి వేయవలసి వచ్చిందని ఉన్నంత అధికారుల నిర్ణయం మేరకే ఉపాధ్యాయులు సుగురు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లవలసి వచ్చిందని గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు వస్తే గ్రామాల్లో సర్కార్ బడులను మళ్లీ తెరిపిస్తామని ఆయన అన్నారు.జయు రాములు, ఎంఈఓ,పెద్దేర్

# నెల్లూరుజిల్లా కందుకూరులో రాజకీయపక్ష సభలో తొక్కిసలాట

డిసెంబరు 28 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

నెల్లూరుజిల్లా కందుకూరులో ఒక రాజకీయపక్ష సభలో తొక్కిసలాట వలన గాయపడ్డారు. 2023 జనవరి 1, న ఆంధ్రప్రదేశ్, గుంటూరులో ఒక రాజకీయపక్ష సభలో చీరలు, వస్తువులు కానుకలు పంపిణీ సందర్భములో జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు మహిళలు మృతిచెందారు.2023 ఫిబ్రవరి 4 న చెన్నై తిరుపత్తూరు జిల్లాలో వాణియంబాడి ప్రాంతములో మురుగన్ తైపూసం ఉత్సవాల సందర్భములో ఒక ప్రైవేటు సంస్థ తలపెట్టిన ఉచిత చీరలు ధోవతీల పంపిణీ కార్యక్రమములో జరిగిన తొక్కిసలాటలో నలుగురు మహిళలు మరణించారు. పదిమంది గాయపడ్డారు.2024 జూలై 2, న ఉత్తరప్రదేశ్, హత్రాస్ లో ఒక ఆధ్యాత్మిక సమావేశములో జరిగిన తొక్కిసలాటలో 122 మంది మరణించారు, 150 మందికి పైగా గాయపడ్డారు.వెనుక నుంచి ఆత్రుత పడే జనులకు ముందు వారి అవస్థ తెలియదు. సరియైన శిక్షణ, ముందుచూపు, ప్రణాళిక లోపించడం వలన యీ ప్రమాదాలు జరుగుతాయి. ఈ ప్రమాదాలు నివారించ దగినవే! ఈ ప్రమాదాలలో యాత్రికులను, ప్రజలను నిందించుట పొరబాటు.



# ఘనంగా కాట శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు 2024 డిసెంబర్ 13

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు.పటాన్ చెరు పట్టణంలోని ఐదు మండలాలు మున్సిపాలిటీలకు సంబంధించినటువంటి కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కాటా శ్రీనివాస్ గౌడ్ బర్త్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం కార్యకర్తలు బ్లడ్ డొనేషన్ చేశారు. పలువురు మాట్లాడుతూ కాటా శ్రీనివాస్ నియోజకవర్గ గుండెల్లో ఎప్పుడూ ఉంటాడని, తను అధికారంలో లేకున్నా పది సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ జెండాను మోసిన వ్యక్తి అని, ఇన్ని సంవత్సరాలుగా కార్యకర్తలను కాపాడుకున్నటువంటి రాష్ట్రంలోనే గొప్ప నాయకుడని అతన్ని అధిష్ఠానం గుర్తించి నామినేటెడ్ పోస్ట్ ఏదైనా ఇవ్వాలని, అప్పుడు ప్రజలందరూ ప్రభుత్వాన్ని మరింతగా స్వాగతిస్తారని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పాల్గొన్న పటాన్చెరువు మండల అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, కౌన్సిలర్ శశిధర్ రెడ్డి మున్నా, శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్ గౌడ్, చంద్రారెడ్డి, మహేష్ గౌడ్, నర్సింగరావు, శోభ,జయమ్మ, కాంగ్రెస్ కార్యకర్తలు, కాటా శ్రీనివాస్ అభిమానులు పాల్గొన్నారు.





# దమ్మాయిపేట మండలంలో పర్యటించిన మంత్రి తుమ్మల ఎమ్మెల్యే జారె

తెలుగు ప్రతినిధి దమ్మాయిపేట 2024 డిసెంబర్ 13

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ మరియు టెక్స్టైల్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మాయి పేట మండలంలో శుక్రవారం పర్యటించి అల్లిపల్లి గ్రామపంచాయతీలో 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించారు.అలాగే అదే పంచాయతీ సత్యనారాయణపురంలో గ్రామస్తుల సహకారం అందించి నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు అనంతరం అల్లిపల్లి గ్రామపంచాయతీలో ఇటీవల ఎమ్మెల్యే గారి చొరవతో నిర్మించిన సీసీ రోడ్డు కల్వర్టులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్ సీనియర్ నాయకులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ , జీసీసీ చైర్మన్ యెర్రెన రాఘవరావు , దమ్మపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వాసం రాణి శ్రీనివాస్ , పలువురు అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం ఉల్లంఘనల కోసం ఎం/ఎస్ జె.పి. హాస్పిటల్ యొక్క నమోదు రద్దు

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం (%జజూా%) కింద అధికారం సాధించిన నాకు, %బీ/ం జీూ%. హాస్పిటల్, %ం.చీ. 8-50 ఏ% 51, మంగల్యాపు షాపింగ్ మాల్ సమీపం, సాయి నగర్, కేసరా నగర్, పీర్జాదిగూడ, మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా, వివిధ చట్టాల ఉల్లంఘనలలో లభించింది.ఈ ఉల్లంఘనల యొక్క పరిశీలనలు మరియు పలు ఫిర్యాదుల ఆధారంగా, ఈ హాస్పిటల్‌లో చోటుచేసుకున్న ప్రధాన సమస్యలు:%జజూా% చట్టం సెక్షన్ 12(1)(%ఱఱ%) ప్రకారం అర్హత కలిగిన వైద్య సిబ్బంది మరియు వైద్య డైరెక్టర్ లేకపోవడం.1971 మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ (%వీుూ%) చట్టానికి విరుద్ధంగా అనధికారంగా ప్రెగ్నెన్సీ టర్మినేషన్లు నిర్వహించడం.అర్హత లేకుండా ప్రత్యేక సేవలను ప్రదర్శించడం మరియు ఆపరేట్ చేయడం.అగ్ని భద్రత, సెవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (%ూూ%), ఫార్మసీ అనుమతులు వంటి అవసరమైన ధ్రువపత్రాలను పొందకపోవడం.%జాజాబీఱు% చట్టం సెక్షన్ 23 ఉల్లంఘనగా అనధికారంగా అల్ట్రాసౌండ్ మరియు ఇతర వైద్య పరికరాలను ఉపయోగించడం.వైద్య పర్యవేక్షణలో ఉన్న పరిపాలకులు మరియు సమీప ఉద్యోగుల వైద్య అర్హతలను తప్పుగా చూపించడం మరియు మాలప్రాక్టీస్ చేయడం.ఈ ఉల్లంఘనల ఆధారంగా, %బీ/ం జీూ%. హాస్పిటల్‌కు %ూష్ట్రశీ-జుబంవ చీశీఱవ% జారీ చేయబడింది, తద్వారా 7 రోజుల్లో వివరణ అందించాలని కోరబడింది. అయితే, సమర్పించబడిన వివరణ సంతృప్తికరంగా లేకపోవడం వల్ల, ఈ అక్రమాలపై చర్యలు తీసుకోవడం జరిగింది.ఫలితంగా, ఈ ఆదేశాన్ని జారీ చేసి అన్ని%శీుూఫ్తజుఙ% ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్స్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, %బీ/ం జీూ%. హాస్పిటల్‌కు ఇచ్చిన అప్లికేషన్ సంఖ్య 857/2021, తేదీ 03/06/2021, 02/06/2026 వరకు, ఇప్పుడురద్దుచేయబడింది.అంతేకాకుండా, %బీ/ం జీూ%. హాస్పిటల్ మరియు దాని మేనేజింగ్ డైరెక్టర్ మరియు మెడికల్ డైరెక్టర్లను ఈ ఆదేశం జారీ చేసిన తేదీ నుండి హాస్పిటల్‌ను నిర్వహించకూడదు అని ఆదేశించబడింది. ఈ ఆదేశం అమలు చేయకపోతే, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం మరియు తెలంగాణ రాష్ట్ర అల్లోపతి ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం (%ుూూాలీజు%) కింద కఠినమైన న్యాయ చర్యలు తీసుకుంటారు.మరియు, ఈ భవనంలో ఉన్న భవన యజమానిని, %ం.చీ. 8-50 ఏ% 51, పీర్జాదిగూడ, అనుమతులు లేకుండా %బీ/ం జీూ%. హాస్పిటల్ ద్వారా హాస్పిటల్ కార్యకలాపాలను లేదా క్లినికల్ కార్యకలాపాలను కొనసాగించకుండా ఆదేశించబడింది. భవన యజమానికి 2 రోజుల గడువు ఇవ్వబడింది, తద్వారా హాస్పిటల్ మేనేజ్మెంట్‌ను భవనాన్ని వదిలించడానికి సమయం ఇవ్వబడుతుంది, పేషెంట్ కేర్ మరియు న్యాయ విధానం నిమిత్తం. ఈ ఆదేశాన్ని పాటించకపోతే, సంబంధిత చట్టాల ప్రకారం న్యాయపరమైన చర్యలు తీసుకుంటారు.



# పత్తి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన సీసీఐ

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

మునిపల్లి మండల పరిధిలోని రాయికోడ్ క్లాస్టర్లో గాల %జజ×% పత్తి కొనుగోను కేంద్రాలని, తనిఖీ చేయడానికి,వచ్చిన తెలంగాణ %జజఱ ూణ% అమర్నాథ్ రెడ్డి గారు మరియు వరంగల్ %+.వీ% అర్జున్ దావె గారులి వారిని కలిసి క్లస్టర్ లో గల, రైతులకు %జజఱ% కొనుగోలులో,కలుగుతున్న ఇబ్బందులను,వారి ద్రుష్టికి తీసుకోని వెళ్లిన %ూవీజ% చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి మరియు,పత్తి కొనుగోలులో %ఎశ్రీ% స్పెషల్ %ఎశీసవ% కొనసాగించాలని,రైతు పండించిన మొత్తం పత్తిని కొనుగోలు చేయాలి అని కోరడం జరిగింది,అలాగె వారిని,సన్మాననించడం జరిగింది,ఇ కార్యక్రమంలొ %ూఎఓ% డైరెక్టర్ మహేష్ కురుమ,%జ.శీ%,వరుణ్ రఘువిర్,తేజ సంతోష్. డి.కలింపాషా.జీన్నిగ్ మిల్ యజమాన్యం,తదితరులు పాల్గొన్నారు.



# లగిచర్ల రైతుకు బేడీలు వేసినందుకు నిరసనగా కరీంనగర్లో రేవంత్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 13**

భూ నిర్వాసిత లగిచర్ల రైతు హీర్యా నాయక్ కు బేడీలు వేసినందుకు నిరసనగా బిజెపి నాయకులు కరీంనగర్ లో కమాన్ వద్ద బీజేపీ కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రేవంత్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ప్రైవేట్ ఫార్మసిటికల్ పరిశ్రమ కోసం నిరుపేద దళిత గిరిజన రైతుల భూములు సేకరించడమే కాకుండా వద్దని వేడుకున్న రైతులను అక్రమ కేసులు బనాయించి జైల్లోకి తోసి సామాన్య గిరిజన రైతు హీర్యా నాయక్ ను ఆసుపత్రికి బేడీలు వేసి తీవ్రవాది, దేశద్రోహి నక్సలైట్ మాదిరిగా తీసుకు వెళ్లడాన్ని నిరసిస్తూ బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాడు టిఆర్ఎస్ ప్రభుత్వం మిర్చి మార్కెట్లో మిర్చి రైతులకు బేడీలు వేసి అవమానపరిస్తే నేడు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముఖ్యమంత్రి అల్లుడి ఫార్మా పరిశ్రమ కోసం భూమిని కోల్పోయిన గిరిజన రైతు హిరియా నాయకులు బేడీలు వేసి తిప్పడం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం మరొకసారి నిరూపించుకున్నదని దుయ్యబట్టారు..మాట మాట్లాడితే తన తాతకు 3000 ఎకరాలు ముత్తాతకు 5000 ఎకరాలు ఉందని తండ్రి పోలీస్ పటేల్ తాత పోలీస్ పటేల్ అని చెప్పుకునే రేవంత్ రెడ్డి తన అల్లుడి ఫార్మా పరిశ్రమ కోసం మాత్రం తన సొంత భూముల్లో ఏర్పాటు చేసుకోకుండా దళిత నిరుపేద గిరిజన రైతుల భూములు లాక్కోవడం ఎందుకో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు.తక్షణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని లగిచెర్ల రైతులపై పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాంపల్లి శ్రీనివాస్ , రెండవ టౌన్ కన్వీనర్ గుంజేటి శివకుమార్ జోనల్ కన్వీనర్లు అవుదుర్తి శ్రీనివాస్, పురం హరిశంకర్, తణుకు సాయి కృష్ణా, సెంట్రల్ జోన్ కో కన్వీనర్ కలికోట మోహన్, మాచర్ల కోటేశ్, ఈస్ట్ జోన్ కో కన్వీనర్లు పోరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాసం గణేష్ ,లడ్డు ముందాడా, కొలిపాక శ్రీనివాస్ ,తోట సతీష్, గుర్రం సమర సింహారెడ్డి, గుండె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచ్ తల్లికి ఘన నివాళులు అర్పించిన

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 13 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి పానగల్ మండలం దొండాయిపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి మాతృమూర్తి తారకమ్మ శుక్రవారం మరణించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి గ్రామానికి వెళ్లి ఆమె పార్థీవ దేహాన్నికి పూలమాలలు సమర్పించిన ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం తారకమ్మా పాడేమోసి ఆమె పట్ల తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.టి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్,మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.





# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబరు 13)**

స్థానిక శ్రీ చైతన్య స్కూల్ లో 2023-24 విద్యా సంవత్సరం పదవ తరగతిలో 10/10 జీపిఎ, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, విద్యార్థులు మంచి ఫలితాలను సాధించడానికి నిరంతరం కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని శ్రీ చైతన్య మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ రాజిరెడ్డి అధ్యక్షతన పాఠశాలలో శుక్రవారం జరిగిన ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో భాగంగా పూలమాలలు,బహుమతులు, షీల్డులు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పాఠశాల ఏజీఎం పద్మాకర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి సృజనాత్మకతో చదవాలని,ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నతమైన స్థానాన్ని చేరుకొని అందరికీ స్ఫూర్తిగా ఉండాలని అన్నారు. జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఆనందం ఏ వృత్తిలో లేదని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఒక ప్రణాళిక బద్ధంగా చదువుకొని 2024-25 విద్యా సంవత్సరం పదో తరగతిలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ హంటర్ రోడ్ బ్రాంచ్ ప్రిన్సిపల్ సురేష్, పాఠశాల అకాడమిక్ డీన్ రజనీకాంత్, సీ ఇంచార్జీ మధు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.




# మెప్మా ఆర్పీల అరెస్ట్

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 13:**

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆర్పీల సంక్షేమ సంఘం పిలుపుమేరకు హైదరాబాద్ మెప్మా కార్యాలయంలో దీక్షకు పిలుపునివ్వగా, హైదరాబాద్ కు వెళ్లిన రాయికల్ మెప్మా ఆర్పిలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మెప్మా ఆర్పీలు మాట్లాడుతూ...ఏడు నెలల నుండి జీతాలు రావడంలేదని, జీతాలు తక్షణమే విడుదల చేయాలని,అధికారుల ఒత్తిడి, వెట్టిచాకిరీలను అరికట్టాలని, ప్రభుత్వపరంగా నిధులు కేటాయించి గౌరవ వేతనాలు ఇచ్చి,పిఆర్సి అమలు చేయాలని,ఆర్పీలకు రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన డ్రెస్ కోడ్ అమలు చేయాలని, ఆర్పీలు మరణిస్తే వాళ్ళ కుటుంబానికి 10 లక్షల బీమా ఇవ్వాలని,20వేల రూపాయల గౌరవ వేతనం పెంచాలని డిమాండ్ చేశారు.నిత్యం మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ,వారిలో ఆర్థిక పురోగతి సాధించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని,అలాగే ప్రభుత్వం నిర్వహించే అన్ని రకాల సర్వేలలో సమగ్రమైన పూర్తి సమాచారాన్ని అందిస్తున్నామని,ప్రభుత్వ కార్యక్రమాలకి మహిళలను సమీకరించడంలో,ప్రభుత్వ పథకాలకు అర్హులకు అందించడంలో గణనీయమైన బాధ్యతలను మోస్తున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం మా శ్రమకు తగిన ఫలితం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్పీలు అనిత,రమ్య, జయసుధ, సుమలత, భాగ్య,అనూష, జ్యోత్స్న,రిజ్వానా తదితరులు పాల్గొన్నారు.



# వంద శాతం మందికి "ఆరోగ్య మహిళ" పరీక్షలు పూర్తి చేయాలి

## "శుక్రవారం సభ"లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 13)**

జిల్లాలో ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ కార్యక్రమం నగరంలోని లక్ష్మీనగర్ లో గల కె.ఈ.ఎస్ గార్డెన్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని మెడికల్ ఆఫీసర్లు ఆరోగ్య మహిళ కార్యక్రమంపై దృష్టి పెట్టాలని అన్నారు. వారి కేంద్రం పరిధిలో గల మహిళలందరికీ వైద్య పరీక్షలు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా సుమారు రూ.50 వేలు ఖరీదు చేసే 54 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ పరీక్షల్లో క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను ముందే గుర్తించి నివారించవచ్చని అన్నారు.గర్భిణీలకు నాలుగు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి అని సూచించారు. ఈ పరీక్షల వల్ల గర్భస్థ శిశువు, గర్భిణీ ఆరోగ్యం పూర్తిస్థాయిలో అంచనా వేయవచ్చని, ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ప్రతి మహిళ ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగు ఏ.ఎన్.సి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మాత్రమే పనిచేస్తాయని, లాభాపేక్ష ఉండదని తెలిపారు.ప్రైవేటుకు ధీటుగా బోధన అందిస్తున్న అంగన్వాడిలో పిల్లలను చేర్పించాలని సూచించారు. మహిళలు ఆకుకూరలు, కూరగాయలు పండ్లతో కూడిన సమతుల ఆహారాన్ని భుజించాలని అన్నారు..అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలపై మహిళలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో జిల్లాలో శుక్రవారం సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతిభ ఆధారంగా ఎంపికైన నిష్ణాతులైన వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నారని, వీరి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని, ఆరోగ్య మహిళ క్లినిక్ లో వారు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు..అనంతరం గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది..కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ సాజిదా, కార్పొరేటర్ స్వప్న, డిసిపిఓ పర్వీన్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి అడ్మిన్ లక్ష్మి పాల్గొన్నారు.



# ధర్మాగ్రహదీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 13:**

నాలుగు డిఎ లు మంజూరు,పి.ఆర్ సి ప్రకటన,పెండింగ్ బిల్లుల విడుదల తదితర సమస్యల పరిష్కారం కోరుతూ,ఈనెల 17న తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చేయనున్న ధర్మాగ్రహదీక్ష పోస్టర్ ను తపస్ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయికల్ ఆవరణ లో శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల,ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చెరుకు మహేశ్వర శర్మ నాయకులు వేముల మధు తపస్ మండల శాఖ అధ్యక్షులు కొండూరి రజినీకాంత్ ప్రధాన కార్యదర్శి రాచర్ల శ్రీనివాస్ పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్,యం డి నజీమ్ నాయకులు బేతి మోహన్ రెడ్డి,కె.రమేష్.కె.ప్రశాంత్,యం డి.ఇంతియాజ్,తదితరులు పాల్గొన్నారు.




# మరో ఎన్కౌంటర్.. ఇద్దరు మావోయిస్టుల హతం

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :- ఛత్తీస్గఢ్:**

ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా భాష కూడా పోలీస్ స్టేషన్ పరిధిలోని నెంద్ర అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం మరోసారి ఎన్ కౌంటర్ జరిగింది భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. ఎదురుకాల్పులు చోటుచేసుకున్న చోట ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. ప్రస్తుతం ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు..



# ఇందిరమ్మ ఇండ్ల సర్వేవివరాలు నమోదు చేసుకున్న అధికారులు

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ,6 గ్యారంటీల్లో ఒకటైన ఇందిరమ్మ ఇల్లు సర్వే యాప్ వివరాలు నమోదు ప్రక్రియను ఇ రోజు మునిపల్లి మండలం లోని కంకోల్ గ్రామంలో ప్రారంభించరు %ూఎఓ% చైర్మెన్ సుధాకర్ రెడ్డి ఏ మండల అధ్యక్షులు పిల్లోడి సతీష్ కుమార్.వారు మాట్లాడుతూ మండలంలోని, అర్హులైన వారందరికీ ఇందరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుంది.అని తెలియజేశారు,ఈ కార్యక్రమం లొ,%ఎజూఎశీ%.హరిందనం రావు, %వఞ ఎజూజూ% రామ్ రెడ్డి,గ్రామ కార్యదర్శి,డైరెక్టర్ మహేష్,సీనియర్ నాయకులు అబెద్ నగేష్.ముకీమ్ రమేష్,పాత్య నాగేష్.పట్లోళ్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వైద్యానికి ప్రాధాన్యత తిమ్మాపూర్ మండలవాసులకు చేరువలో 108 అంబులెన్స్ సేవలు

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 13**

రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.తిమ్మాపూర్ మండల ప్రజలకు 108 అంబులెన్స్ సేవలు చేరువయ్యాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.తిమ్మాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరైన అంబులెన్స్ వాహనానికి ఎమ్మెల్యే పచ్చజెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ..పేద ప్రజలకు వైద్యం అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా 250 నూతన అంబులెన్స్ వాహనాలను సమకూర్చిందన్నారు.అందులో భాగంగానే తిమ్మాపూర్ మండలానికి కూడా నూతన అంబులెన్స్ రావడం, ఈ వాహనంలో అన్ని రకాల అధునాతన సదుపాయాలు కలిగి ఉండటం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండే అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అత్యవసర పరిస్థితులల్లో అందించే అంబులెన్స్ సేవలు రోగి ప్రాణాన్ని నిలుపుతాయన్నారు.అవసరమైనప్పుడు మాత్రమే 108 కు ఫోన్ చేయాలే తప్పా ఆకతాయి పనుల కోసం మాత్రం కాల్ చెయొద్దన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా నిరుపేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి 10 లక్షల వరకు పొందగలిగే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, వైద్యులు డాక్టర్ అరుణ, డాక్టర్ కిరణ్, డాక్టర్ సాహితి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, ఎస్.కొండల్ రావు, కుంట రాజేందర్ రెడ్డి,బుధారపు శ్రీనివాస్, పోలు రాము, పోలు రమేశ్,ముస్కుల లక్ష్మారెడ్డి, నగునూరి శ్రీనివాస్, బుర్ర వంశీ,తాళ్ల కిరణ్, దొనపాటి మధుసూదన్ రెడ్డి, ఎన్.మహేశ్, చిలుకూరు అనిల్, పైడిపల్లి స్వామి తోపాటు అంబులెన్స్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అల్లు అర్జున్ అరెస్ట్‌ను ఖండిస్తున్నాను

## సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టు సరికాదు

## మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 తెలుగు వెలుగు :**

జాతీయ స్థాయిలో తెలుగు సినీ పరిశ్రమకు గుర్తింపు తెచ్చిన వ్యక్తి అల్లు అర్జున్.ఆరోజు ప్రముఖులు వి ఐ పి లు వస్తున్నారు కావున భద్రత పెంచమని థియేటర్ యాజమాన్యం లిఖిత పూర్వకంగా ప్రభుత్వాన్ని కోరిన సరే ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు.ప్రభుత్వం ప్రజల భద్రత గాలికొదిలేసి థియేటర్ దగ్గర ఎలాంటి భద్రత కల్పించకపోవడం వల్లే తొక్కిసలట జరిగి ఒక మహిళ ప్రాణం కోల్పోయింది.ఈ చేతగాని ప్రభుత్వం ప్రతి విషయంలో విఫలం అవుతూ వస్తుంది.ప్రజల భద్రత గాలికొదిలేసి ఆ తప్పిదాన్ని ప్రముఖల మీద రుద్ది అరెస్ట్ లకి పాల్పడటం సిగ్గు చెటు.చట్టం ఎవరికీ చుట్టం కాదు ప్రజా పాలన అని చెప్పుకునే ఈ ప్రభుత్వానికి ప్రజల యొక్క సమస్యల పట్ల కనీస అవగాహన లేకపోవడంతో ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీస్కుని ఎంతో మంది ప్రాణాలు కోల్పోవటానికి కారణమైన వారిని మొదట అరెస్ట్ చెయ్యాలి



# మాజీ సర్పంచ్ మేన అల్లుడూ రిసెప్షన్ లో పాల్గొన్న

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 13 తెలుగు వెలుగు న్యూస్**

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు మాజీ సర్పంచ్ గౌడ్ మేనల్లుడు రాజేశ్ వివాహం జ్యోతితో అప్పాయిపల్లి మన్యతాండ నందు జరిగింది.ఇట్టి రిసెప్షన్ లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ నాయక్ , రఘువర్ధన్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, దేవర్ల.నరసింహ,నరేష్, కస్నా నాయక్,గంగ్య నాయక్, వసురాం నాయక్, తోట.శ్రీను, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# ఆటల్లోనూ విద్యార్థులు ఆరితేరాలి

## సీఎం కప్ విజేతలకు బహుమతుల అందజేత

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తెలుగు తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 13**

విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా ఆటల్లో ఆరితేరాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం బెజ్జంకి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు,సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలను నిర్లక్ష్యం చేయవద్దని, తమకు ఆసక్తి గల క్రీడల్లో రాణించేందుకు సాధన చేయాలన్నారు. క్రీడల వల్ల పోటీతత్వం పెరుగుతుందని,విద్యార్థుల మధ్య చెలిమిని,బలిమిని పెంపొందిస్తాయని,అంతేకాకుండా సత్వర నిర్ణయాలు తీసుకునే లక్షణాలు అలవడతాయని ఆయన పేర్కొన్నారు.140 కోట్ల పైచిలుకు జనాభా గల మన దేశం అంతర్జాతీయ స్థాయిలో పతకాల పట్టికలో వెనుకబడడానికి ఆటలపట్ల నిరాధరణ, పాఠశాల స్థాయి నుంచి తగిన శిక్షణ ఇవ్వకపోవడం కారణమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి కడవెర్గు ప్రవీణ్, మండల తహశీల్దార్ ఊట్కూరి శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి మహతి లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీరాములు,పిజికల్ డైరెక్టర్ మాలతి, పంచాయతీరాజ్ ఏఈ సమ్మయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పులి సంతోష్, బోనాల మల్లేశం, జి.మల్లేశం, పార్టీ నాయకులు ఎం.చెన్నారెడ్డి, కె.సందీప్, ఆర్ నర్సయ్య, లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. దాచారంలో.... బెజ్జంకి మండలం దాచారం గ్రామంలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన సిసిరోడ్డు పనిని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వంటగది నిర్మాణ పనుల





# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

## మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 తెలుగు వెలుగు :**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 25వ వార్డు, చైర్ పర్సన్ సొంత వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను చైర్ పర్సన్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 6 గారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. 6 గారంటీలలో ప్రధానమైనది ఇందిరమ్మ ఇండ్ల పథకం. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఈ పథకంలో ఎలాంటి తప్పులు జరగకుండా నిజమైన అర్హులకే ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపినట్లు చైర్ పర్సన్ వెల్లడించారు. కావున అర్హులు అయినవారు మీ ప్లాట్ కు సంబంధించిన పట్టా పత్రం లేదంటే ప్రాపర్టీ టాక్స్ కట్టిన రిసిప్ట్ అలాగే కరెంట్ బిల్లు ఏది ఉన్న దాని ఆధారంగా ఇల్లు మంజూరు అవుతుందని తెలిపారు. ఇప్పటికే మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ఏడుగురితో ఇందిరమ్మ కమిటీలు వేయడం జరిగింది. వారు ఇచ్చిన సర్వే ఆధారంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, టిపిఓ వేణుగోపాల్, ఆర్వో కృపాకర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఏసుదాసు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల పై దాడి సహించేది లేదు

## జర్నలిస్టులపై దాడి సిగ్గుచేటు

## జర్నలిస్టు భద్రతకు ప్రత్యేక చట్టం రూపొందించాలి

## టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 13**

జర్నలిస్టులపై దాడి సహించేది లేదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. శుక్రవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ విషయంపై తీవ్రంగా ఖండించారు. రోజురోజుకు జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై దాడులు అరికట్టేందుకు ప్రభుత్వాలు స్పందించి జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం రూపొందించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల దాడికి నిరసనగా టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిరసన తెలిపి వినతి పత్రాల సమర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబు పై హత్య నేరం కింద కేసు నమోదు చేసి ఇలాంటి ఘటనలు పునర్వృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనాలు చేపడతామని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు తారు, బిక్కజి, దేవనూరి రమేష్, రాధాకృష్ణ చారి, అబ్దుల్ హన్నాన్ , తిరుపతి చారి, రాజు, మేకల శ్రీనివాస్ , వారణాసి శ్రీనివాస్, రమేష్ , మిలీన్ కుమార్ , మోయిన్ , సాయి , రవి, నరేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటు వచ్చిన రైతుకు బేడి లు వేసి ఆసుపత్రికి తరలించడం అమానుషం

## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

## రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)**

వైరా:- లగచర్ల ఫార్మా కంపెనీల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణ కి వ్యతిరేకంగా జరిగిన రైతు పోరాటం లో జైలు లో ఉన్న రైతు హిర్యనాయక్ కు గుండె పోటు వచ్చి వైద్య కోసం ఆసుపత్రి కి చేతులకు సంకెళ్లు వేసి పోలీసులు తరలించడం అమానుష చర్య అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. రైతు కు సంకెళ్లు ను నిరసిస్తూ శుక్రవారం తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లగచర్ల లో ఫార్మా కంపెనీల కోసం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి కూడా రైతులపై పెట్టిన కేసులు ఉపసంహరించకపోగ జైల్లో ఉన్న రైతుకు ఛాతీ లో నొప్పి వస్తే ఏలాంటి ఒత్తిడి లేకుండా ఆసుపత్రి కి తరలించాలి అలా కాకుండా సంకెళ్లు వేసి ఇబ్బందులు కి గురి చేయడం అమానుషం అని అన్నారు, సంఘటన కు కారణం మైన అధికారులు పై చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం భాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు,కౌలు రైతు సంఘం నాయకులు యనమద్ది రామకృష్ణ , పల్లె బోయిన కృష్ణ, కురగుంట్ల శ్రీనివాసరావు,వడ్లమూడి మధు, సిఐటియు నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరావు, మచ్చా కృష్ణ మూర్తి,కొంగర సుధాకర్, మాడపాటి రాజేష్,దొసపాటి పుల్లయ్య,పునాటి సూరయ్య తదితరులు పాల్గొన్నారు





# ఘనంగా మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జన్మదిన వేడుకలు

## టియుడబ్ల్యూజేహెచ్-143 జిల్లా అధ్యక్షులు భక్షి శ్రీధర్ రావు

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 13 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ రాష్ట్ర అధ్యక్షులు ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బక్షి శ్రీధర్ రావు మాట్లాడుతూ త్వరలో అల్లం నారాయణ మారుతీ సాగర్ వనపర్తి జిల్లాకి రానున్నారని పెద్ద ఎత్తున జర్నలిస్టులతో సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని అల్లం నారాయణ ఇలాంటి ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరారు ఈ. కార్యక్రమంలో నరసింహారెడ్డి రమేష్ రెడ్డి జానీ సుంకరి రమేష్ అశోక్ రెడ్డి గోవర్ధన్ రాము శివ సయ్యద్ జియా తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి సిజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ తక్షణమే ప్రారంబించేలా చర్యలు తీసుకోండి

## తిరుపతి పార్లమెంటు పరిదిలోని ఈఎస్ఐ హాస్పిటల్స్, డిస్పెన్సరీల నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలి

## పార్లమెంటు జీరో హవర్ లో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి

**తెలుగు వెలుగు ప్రతినిధి తిరుపతి 2024 డిసెంబర్ 13**



తిరుపతిలో సిజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ తక్షణమే ప్రారంభించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తూ కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం సిజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను తిరుపతిలో ప్రారంభించడానికి నిర్ణయం ప్రకటించి ఏడాది పూర్తవుతున్నా సిబ్బంది నియామక అనుమతుల విషయంలో జాప్యం కారణంగా ఇంతవరకు ప్రారంభం కాలేదని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేటి పార్లమెంటు జీరో హావర్ లో ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.సిజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ అందుబాటులోకి రాక కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ఆరోగ్య సేవలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సెంటర్‌ను తక్షణమే ప్రారంభించడానికి పూర్తి స్థాయిలో సిబ్బంది అనుమతులపై సమీక్ష పూర్తయ్యే వరకు అందుబాటులో ఉన్న సిబ్బందిని ఉపయోగించుకుని లేదా అవసరమైతే అదనపు కాంట్రాక్టు సిబ్బందిని నియమించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని గౌరవ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.తిరుపతి, నెల్లూరు జిల్లా పరిదిలోని శ్రీసిటీ పారిశ్రామికవాడ లోని 100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్స్ నిర్మాణం ఆలస్యం కావడం కూడా ప్రధానమైన సమస్యగా మారిందని నిర్మాణం త్వరగా పూర్తయి త్వరలో అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తెసుకోవాలని అభ్యర్థించారు. అలాగే తిరుపతి 50 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ పెరిగిన ఈఎస్ఐ లబ్దిదారుల అవసరాలను తీర్చేందుకు సరిపోవటం లేదని ఈ హాస్పిటల్‌ను 100 పడకల హాస్పిటల్ గా పెంచాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా, తిరుపతి జిల్లా సత్యవేడు, తిరుమల, నాయుడుపేట, వరదాయపాలెం నెల్లూరు జిల్లా ముత్తుకూరులో ఈఎస్ఐ డిస్పెన్సరీలు పని చేయడంలేదని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెసుకెళ్ళారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించి ఆరోగ్య సేవలను తక్షణమే ప్రారంభించి సమర్థవంతమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర మంత్రికి తిరుపతి ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి చేశారు.

# హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా

## పెద్దపల్లి జిల్లా జాయింట్ సెక్రటరీ గా చందా చంద్ర కాంత్

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 13**

జాతీయ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా మంగళవారం రోజు రాజమండ్రిలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జాతీయ అధ్యక్షులు చెన్నుపాటి శ్రీకాంత్ , జాతీయ ప్రధాన కార్యదర్శి నందం నరసింహులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నానాజీ ఆధ్వర్యం లో జరిగిన కారిక్రమం లో ముఖ్య అతిధిగా ఏ పి పర్యాటక, సిని ఆటోగ్రాఫి శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు.. ఖని లక్ష్మి నగర్ వాసి చందా చంద్ర కాంత్ ని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా పెద్దపల్లి జిల్లా జాయింట్ సెక్రటరీ గా నియమిస్తూ ఘనంగా సన్మానం చేశారు,ఈ కారిక్రమంలో మాజీ జడ్జి , డాక్టర్స్ , లాయర్స్ , జర్నలిస్ట్స్ , వ్యాపార వేత్తలు ,ప్రభుత్వ అధికారులు తడితరులు పాల్గొన్నారు..



# గంజాయి అక్రమ రవాణపై ఉక్కు పాదం మోపాలి. అలవాటు పడిన నేరస్తులపై పిడి యాక్ట్ నమోదు చేయాలి.

**వార్షిక తనిఖీలలో భాగంగా జహీరాబాద్ పోలీసు స్టేషన్, సబ్-డివిజన్ కార్యాలయం తనిఖీ..**

**సస్పెక్ట్, కేడిల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలి. యాక్టివ్ అఫెన్డర్స్ పై షీట్స్ ఓపెన్ చేయాలి.**

**జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసుల పని తీరు బాగుంది.: జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్**

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు తేది: 13.12.2024 నాడు, జహీరాబాద్ పోలీసు స్టేషన్, డియస్పి కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్., గారు జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అనంతరం డియస్పి గారితో కలిసి పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. సిబ్బందితో మాట్లాడుతూ.. వారి ఆరోగ్య పరిస్థితి, నిర్వహించే విధులను గురించి అడిగి తెలుసున్నారు. సిబ్బంది, అధికారులు క్రమ శిక్షణతో ఉండి పూర్తి నిబద్ధతతో విధులు నిర్వహించాలని అన్నారు. అనంతరం పోలీసు స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఎన్.బి.డబ్ల్యూ చేధనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఎన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ చేయాలని అన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను చెక్ చేస్తూ.., తగు సలహాలు సూచనలు చేశారు. డౌరీ డెత్, ఎస్సి,ఎస్టీ వంటి సున్నిత కేసులను ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు నూతన చట్టాలను అనుసరిస్తూ క్రైమ్ సీన్ వీడియోగ్రఫీ చేయాలని, నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేస్తూ నిజమైన నేరస్తులకు న్యాయ స్థానం ముందు శిక్ష పడేలా చూడాలని అన్నారు. అదే విధంగా గ్రేవ్ కేసులలో ఇన్స్పెక్టర్లకు తగు సలహాలు, సూచనలు చేస్తూ నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ను త్వరితగతిన పూర్తి చేసే విధంగా యస్.హెచ్.ఒ.లకు గైడ్ చేయాలని డియస్పి గారికి సూచించారు. ఓవర్ అల్ గా జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీసుల పనితీరు బాగుందని వారి సేవలను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ గారు మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో ఒకటని, ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉండటం వలన అధిక ట్రాఫిక్ సమస్య ఉందని అన్నారు. ఈ ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి అధిక మొత్తంలో సిబ్బందిని కేటాయించడంతో పాటు 2-ట్రాఫిక్ ఇ-బైక్ లను కూడా కేటాయించడం జరిగింది అన్నారు. ఫూట్ పాత్ పై దుకాణలను ఏర్పాటు చేసి ఇతర వాహనదారులను ఇబ్బందులకు గురిచేయరాదని, అన్నారు. ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉండటం వలన ఎక్కువగా గంజాయి వంటి ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు అవకాశం ఉంటుందని, తరుచూ వెహికల్ చెకింగ్ చేయడం వలన అక్రమ రవాణను నియంత్రించవచ్చు అన్నారు. గంజాయి సాగు, అక్రమ రవాణాలో యాక్టివ్ నేరస్తులపై మట్కా నిర్వహకులపై పిడి






యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. నాకాబంది వంటి స్పెషల్ డ్రైవ్స్ చేపట్టి అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం ద్వారా వివిధ రకాల ఆస్తి సంభందిత నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. జిల్లాలో నిషేదిత గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ అమ్మకాలు, అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్ మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ఉక్కు పాదం మోపాలన్నారు. జిల్లా సరిహద్దులలో, హైవే లపై హై-రెసల్యూషన్ సిసి కెమెరాలను ఏర్పాటు చేయించాలని, సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. శాంతి భధ్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలిసింగ్ నిర్వహిస్తూ, 24బి7 ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, భూ సంభందిత చీటింగ్స్ మరియు నూతన చట్టాల గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, జహీరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, జహీరాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ హనుమంతు, సబ్-డివిజన్ ఎస్ఐ లు తదితరులు ఉన్నారు.

# అందరి మన్ననలు పొందిన ఇల్లందు ఎంఆర్ఓ కోట రవి

**తహసిల్దార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక**

**తహసిల్దార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నిక పట్ల జిల్లా వ్యాప్తంగా హర్షతిరేకం**

**గతంలో ఎంఆర్ఓ గా మిగిలిన తహసిల్దార్ లకు అనేక విషయాల్లో బాసటగా నిలిచిన కోట**

**తహసిల్దార్అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన బహుజన బిడ్డ**

**ఎం ఆర్ ఓ ల సమస్యల పై క్రియాశిలక పాత్ర వహిస్తాను అంటున్న కోట రవి**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఇంతింతై వటుడింతై మరియు తానింతై నభోవీధిపై నంతై ఈ పద్యం ఏదో ఒక సందర్భంలో వినని వారుండరనుకుంటాను. ఒక సామాన్యుడిగా బ్రతుకు ప్రారంభించి. అంచెలంచలుగా ఎదిగి ఉన్నత శిఖరాలకు చేరుకున్న వ్యక్తిని గురించో, అలాగే సన్నగా ప్రారంభమై క్రమక్రమాభివృద్ధి పొంది మిన్నగా రూపొందిన దాన్ని గురించో చెప్పేటప్పుడు 'ఇంతింతై వటుడింతయై అన్నట్టు ఎదిగిపోయాడు' అని చెప్పుకోవటం పరిపాటి. అంతగా ప్రజల నాలుకల మీద కనీసం మొదటి లైను ఐనా నిలిచిపోయింది ఈ పద్యం. ఈ పద్యంలోని ప్రసన్నమైన శైలి చెప్పకనే చెబుతుంది ఇది బమ్మెర పోతనామాత్యుని పద్యమని. పోతన ఆంధ్రీకరించిన భాగవతం అష్టమ స్కంధంలో వామనుడు త్రివిక్రముడై పెరిగిపోయే దృశ్యాన్ని అత్యంత సహజసుందరంగా వర్ణించిన పద్యం ఇది. ఇలానే ఉంది మన ఇల్లందు ఎంఆర్ఓ కోట గారి ఉన్నతి గురించి చెప్పాలంటే నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సమస్యలు పరిష్కారం చేస్తూ మండల తాసిల్దారుగా మంచి సేవలందించి ప్రజా తాసిల్దార్ పేరు ప్రఖ్యాతలు గాంచిన తాసిల్దార్ కోట రవికుమార్ గారు ఖమ్మం జిల్లా బోనకల్ దళిత కుటుంబంలో పుట్టి కింద స్థాయి నుండి కష్టపడి చదువుకొని అంచలంచెలుగా కష్టపడి చదువుకొని విశ్వవిద్యాలయంలో చదువుకొని గ్రూప్ టు ఉద్యోగం సాధించిన నేపథ్యంభద్రాద్రి కొత్తగూడెం జిల్లా తాసిల్దార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నియామకమైన కోటా రవి కుమార్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ తాసిల్దార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మరియు రెవెన్యూ అధికార యంత్రాంగం శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్ష వ్యక్తం చేశారు అలాగే కోటా రవి గారి సేవలు తాసిల్దార్ అసోసియేషన్ కి ఎంతో ఆవశ్యకత ఉందని సంతోషం వ్యక్తం చేశారు తాసిల్దార్ కోట రవి గారు ముందు నుంచే తాసిల్దార్ మరియు రెవెన్యూ శాఖలో అధికారులు సిబ్బంది ఎలాంటి సమస్యలు రాకుండా వారి సమస్యలు పరిష్కారం చేయడంలో గతంలోనూ ఇప్పుడు క్రియాశీలకంగా సేవలందిస్తారని నమ్మకం ఉందని తెలియజేశారు. అయన ఇంతకుముందు జూలూరుపాడు మండలం మరియు సింగరేణి మండలంలో ఎంఆర్ఓ గా విశేషమైన సేవలు అందించారు. ఇల్లందు ఎంఆర్ఓ బాధ్యతలు స్వీకరించినా నాటి నుండి వారు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు మండల్ స్థాయిలో పనిచేసే మండల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, గ్రామ సహాయకులు, గ్రామ సేవకులు





మరియు ఇతర సబార్డినేట్ ప్రత్యేక సిబ్బందిపై సాధారణ నియంత్రణ మరియు పర్యవేక్షణను అమలు చేస్తున్నారు. మండల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మరియు అదనపు రెవెన్యూ ఇన్స్పెక్టర్ల టూర్ డైరీలను నిరంతరం సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు. మండల్ రెవెన్యూ అధికారి పరిధిలోకి వచ్చే సాధారణ విచారణలను చేపడుతూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. ప్రోటోకాల్ విధులకు హాజరౌతు ఇష్యూ కమ్యూనిటీ,సాల్వెన్సీ, నేటివిటీ,ఆదాయం,కుటుంబ సభ్యుల సర్టిఫికెట్ల పై ఎప్పటికప్పుడు ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలు, నియమాలు మరియు మాన్యువల్లుపై మండల స్థాయిలో అధికారాన్ని అమలు చేస్తున్నారు. లా అండ్ ఆర్డర్ సహా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ యొక్క విధులను వ్యాయామం చేయడం లో ముందంజ లో ఉంటున్నారు. అలాగే పోలీసుల అభ్యర్ధన మేరకు మృతదేహాలను వెలికి తీయడంలోను సహాయ సహకారాలు అందిస్తున్న కోట గారు బాండెడ్ లేబర్ యొక్క నిబంధనలను అమలు చేస్తున్నారు. ఇలా ఎన్నో కార్యక్రమల్లో ఎం ఆర్ ఓ గా తన బాధ్యతలు నిర్వహించడంలో జిల్లాలోనే ఇల్లందు మండలాన్ని ముందంజలో నిలిపి ఆదర్శ ఎంఆర్ఓ గా నిలుస్తున్న కోట రవి గారికి జిల్లా ఎంఆర్ఓ ల అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైనందుకు మండల వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు కుల సంఘాల నాయకులు పార్టీలకు అతీతంగా శు భాకాంక్షలు తెలుపుతున్నారు.

## బడుగు బలహీన వర్గాలను ఏకం చేస్తాం

**తెలంగాణ తల్లిగా చాకలి ఐలమ్మను ప్రకటించేంతవరకు ఉద్యమిస్తాం.**

**తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ బీవడ్డెబోయిన శ్రీధర్..**

**తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 13**




యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో విలేఖరులతో తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ వడ్డెబోయిన శ్రీధర్ మాట్లాడుతూ...తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మను విస్మరిస్తే ఓటు బ్యాంకుతో బుద్ధి చెప్తాం అని అన్నారు. ఆనాటి వెట్టిచాకిరి బారి నుండి విముక్తి కల్పించిన తెలంగాణా వీరనారి చాకలి ఐలమ్మను తెలంగాణా తల్లిగా ప్రభుత్వం ప్రకటించకుండా ఒక రూపాన్ని తయారు చేసి ఆ రూపంలో ఐలమ్మ స్ఫూర్తి కనిపిస్తుందని అనడం యావత్ తెలంగాణా ఆత్మగౌరవాన్ని దెబ్బతిసే విధంగా ఇప్పటి వరకు పాలకులు,ప్రభుత్వాలు అవమాన పరిచాయి. ఐలమ్మ స్ఫూర్తితో పదవులు పొందిన నాయకులు రాజకీయాల కోసం, జాతి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారు. ఇప్పటికైన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రజక సంఘల సోదరులు మేల్కొని ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రభుత్వం ప్రకటించేంత వరకు అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో ఆమె చిత్రపటాలు విగ్రహాలు ఏర్పాటు చేసి ఐలమ్మ చరిత్రను ప్రపంచానికి భవిష్యత్ తరాలకు ఆమె స్ఫూర్తినీ తెలయచేసే విధంగా మరో ఉద్యమాన్నికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## పురుగుల మందు తాగి వృద్ధుడు మృతి

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ డిసెంబర్ 13:**

రాయికల్ మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన గోనెకాపు కులస్తుడు ఇప్ప రాజలింగం ఈనెల 12వ తేదీన మధ్యానం 03:00 గంటల సమయంలో భూమి త్రోవ్వ విషయం పరిష్కారం అవ్వట్లేదనే మనస్తప%శీ%తో,అదే భూమి వద్ద పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసున్నాడని భార్య ఇప్ప కనుకవ్వ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుదీర్ రావు తెలిపారు

## సీఎం సహాయనిధి పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తుంది

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు**

**తెలుగు వెలుగు డిసెంబర్ 13. :**

కుమురం భీం జిల్లా రెబ్బెన మండల కేంద్రానికి చెందిన శ్రీమతి పోచమ్మ 46,000 వేల రూపాయలు,శ్రీమతి మడ్డి రామలక్ష్మి 16,000 వేల రూపాయలు మరియు శ్రీమతి రజీత 14,000 వేల రూపాయలు సి ఎం సహయనిధి నుండీ చెక్కులు మంజూరు అయినావి. ఆసిఫాబాద్ లో కుమురంభీం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు అట్టి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుడ్య రమేష్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గం దేవాజీ,మాజీ ఉపసర్పంచ్ మడ్డి శ్రీనివాస్ గౌడ్,మోడెం చిరంజీవి గౌడ్,ఆలయ కమిటీ చైర్మెన్ లెందుగురే జయరాం,మోడెం రాజేంద్రప్రసాద్ గౌడ్,మోడెం కిషన్ గౌడ్,సురేష్ పాల్గొన్నారు

# పవిత్రమైన వృత్తిలో ఉండి పాడుపనులు ఏంటి...

**ఫోక్సో కేసు అయి జైలుకు వెళ్లిన తీరు మారలే ...**

**ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెస్తున్న కీచక ఉపాధ్యాయుడు**

**విద్య బుద్ధులు నేర్పాల్సిన వాడు బుద్ధిలేని పనులు చేస్తున్న విద్యాశాఖ ఏం చేస్తున్నట్లు....**

**ఇలాంటి వాడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్**

**జిల్లా అధ్యక్షులుతీన్మార్ మల్లన్న టీం ఘనపురం శ్రీనివాస్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13 తెలుగు వెలుగు :**



పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థినుల పట్ల వికృత చేష్టలు చేసిన ఉపాధ్యాయుడు కిష్టయ్య పైన విద్యాశాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలి లేదంటే జిల్లా విద్య శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తాం... సమాజానికి విద్య బుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు వికృత చేష్టలు చేయడం పట్ల విద్యార్థి సంఘాలు మరియు తీన్మార్ మల్లన్న టీం తీవ్రంగా మండిపడుతుంది , గతంలో ఈ కీచక ఉపాధ్యాయుడు నవపేట్ లోని ఆర్గతల గ్రామంలో విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుకు అప్పట్లో ఫోక్సోకేసు నమోదు అయినట్లు జిల్లాలో జరిగిన అంశంగా మారింది. అయినా ఈ ప్రబుద్ధుడి వికృత చేతులు మరణం లేదు కాబట్టి ఇతని రిమూవల్ ఆఫ్ (రిమూవల్ ఆఫ్ సర్వీస్ ) సర్వీస్ నుంచి తొలగించాలని విద్యాశాఖను ప్రభుత్వాన్ని తీన్మార్ మల్లన్న టీం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఘనపురం శ్రీనివాస్ డిమాండ్ చేస్తున్నారు... జైలుకుపోయిన తీరు మారలే కాబట్టి ఇతనికి కఠిన కారాగార శిక్ష వేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది.

# భద్రాచలం కొవ్వూరు మధ్య ఓ కూత పెట్టనున్న రైలు

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

ఖమ్మం పార్లమెంట్ బిజెపి కంటెస్టెడ్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, మరియు మహబూబాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు అజ్మీర సీతారాం నాయక్ లు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కొవ్వూరు భద్రాచలం రైలు మార్గానికి కేంద్ర ప్రభుత్వం మార్గం సుగమం చేసింది ఈ ప్రాజెక్టుకు అవసరమైన బడ్జెట్ కేటాయించినట్లు రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ఆర్థికంగా వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతాలను కలుపుతూ ఈ రైల్వే లైన్ ఉండబోతుందని రానున్న ఐదు సంవత్సరాల కాలంలో మొత్తం ప్రాజెక్టు పూర్తవుతుందని పనులన్నీ దశలవారీగా సాగుతాయని తెలియజేశారు. అదేవిధంగా కొవ్వూరు భద్రాచలం మార్గానికి 2155 వేలకోట్లు మంజూరు చేస్తున్నట్లు రైల్వే మంత్రి తెలియజేశారు. దేశంలో కాంగ్రెస్ 70 సంవత్సరాల పరిపాలనలో ఉండి చేయలేని పనులను నరేంద్ర మోడీ 10 సంవత్సరాలలో చేసారని, పెండింగ్ లో ఉన్న అనేక రైల్వే మరియు రోడ్డు ప్రాజెక్టులను పూర్తి చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నారని, ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న కొవ్వూరు భద్రాచలం రైల్వే లైన్ కి నిధులు విడుదల చేయడమే దానికి నిదర్శనమని కొనియాడారు. ఈ రైల్వే లైన్ కి ఇంత త్వరగా మార్గం సుగమం చేసినందుకు నరేంద్ర మోడీకి వారు ధన్యవాదములు తెలియజేశారు. కొవ్వూరు భద్రాచలం రైల్వే లైన్ పూర్తయితే ఏపీ మరియు తెలంగాణకు మధ్య దూరం తగ్గుతుందని, రవాణా వ్యవస్థ కూడా మెరుగుపడుతుందని వారు అన్నారు. కొవ్వూరు, భద్రాచలం రైల్వే లైన్ కు నిధులు విడుదల చేసినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల తరఫున తాండ్ర వినోద్ రావు మరియు అజ్మీరా సీతారాంనాయక్ లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్ కి ధన్యవాదములు తెలియచేసినారు.





## మల్దకల్ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ తోట శ్రీనివాస రావు

**తెలుగు వెలుగు ప్రతినిధి గద్వాల్ డిసెంబర్ 13**

మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ తగు బందోబస్తు చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రం బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్పి పోలీస్ స్టేషన్ సందర్శించి జాతర ఏర్పాట్ల గురించి సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడారు. జాతరలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏర్పాట్లపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సిఐలు టంగుటూరి శ్రీను, టాటా బాబు, ఎస్సై లు, సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పట్వారి అరవందరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.....



## కమీషనరేట్ పరిధిలోని గ్రూప్ -2 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

### గ్రూప్ - 2 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు.

### పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)




కమీషనరేట్ పరిధిలో 66 పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న 23,969 మంది అభ్యర్థులుడిసెంబర్ 15,16 తేదీలలో %ు+ూాజ% ఆధ్వర్యంలో జరగనున్న గ్రూప్-%××% పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్యాక్ట్ - 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 15 మరియు 16 తారీఖులలో రామగుండం పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా మొత్తం 23,969 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని అందులో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 18 పరీక్షా కేంద్రాలలో 9018, మరియు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 48 పరీక్షా కేంద్రాలలో 14,951 మంది హాజరు కానున్నారు. పరీక్షా కేంద్రాలలో నిర్వహించే గ్రూప్-%××% పరీక్షల సందర్భంగా డిసెంబర్ 15 ఉదయం 6:00 గంటల నుంచి డిసెంబర్ 16 సాయంత్రం 6:00 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు 300 మీటర్ల దూరంలో గుంపులుగా వుండరాదని, ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలకు అనుమతి లేదని పేర్కొన్నారు. పరీక్షా సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదే విధంగా పరీక్షా సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 బి ఎన్ ఎస్ ఎస్సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు.

## కురవి వీరభద్ర స్వామి ఆలయ ధర్మకర్తగా పదవి స్వీకారం చేసిన

### కాసుల మల్లికార్జున్

### అభినందనలు తెలిపిన మున్నూరుకాపు శ్రేయోభిలాషుల సంఘం

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )



మహబూబాబాద్ జిల్లాలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ ధర్మకర్తగా హైదరాబాద్ పాతబస్తికి చెందిన 'వి' సొల్యూషన్స్ అధినేత కాసుల మల్లికార్జున్ రెండవ సారి ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. వీరు గత సంవత్సరము ఆలయ ధర్మకర్తగా తన విధులను విజయవంతంగా నిర్వహించారు. శ్రీ మల్లికార్జున స్వామి సేవా సమితి సంయుక్త కార్యదర్శిగా, మేరా దేశ్ మేరా మొహల్లా ప్రధాన కార్యదర్శిగా పలు ధార్మిక, సామాజిక, సేవా సంస్థల కార్యక్రమాలలో ముఖ్య భూమిక పోషించారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ కార్యవర్గ సభ్యులుగా సేవలు అందిస్తున్నారు. కాసుల మల్లికార్జున్ భవిషత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని "మున్నూరుకాపు శ్రేయోభిలాషుల సంఘం" పేర్కొన్నది.

## గంజాయి మత్తులో తండ్రిని చంపిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్ )



ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసైన కొడుకును మందలించి సరైన దారిలో పెట్టాలని ప్రయత్నించిన కన్న తండ్రి మీద ద్వేషం పెంచుకుని, పెట్రోలు పోసి తగలబెట్టి సదరు వ్యక్తి మరణానికి కారణమైన సంఘటన %జతీ.చీూ% 181/2024 కేసులో నిందితుడు తిరుపతి అనురాగ్ %ం/శీ% రవీందర్‌ను, వయస్సు 25 సంవత్సరాలు %=/శీ% ఆరెంజ్ అవెన్యూ కాలనీ, తుర్కయంజాల్, రంగారెడ్డి జిల్లా వాసిని దోషిగా నిర్ధారించి జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో %ఖ/రా 302 ఞూజ%, ఆదిబట్ల స్టేషన్ %ూజ చీూ% 674/2024 ప్రకారం ఎల్ బి నగర్‌లోని రంగారెడ్డి జిల్లా %ూణజీ% గారు నిందితుడిని ఈ రోజు అనగా 13/12/2024న దోషిగా నిర్ధారించారు. లిఈ కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష మరియు రూ.1000/- జరిమానా విధించబడిందిలిఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి. శోభారాణి గారు వాదనలు వినిపించారు

## ఇందిరమ్మ ఇల్లు సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు....

అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 13 (తెలుగు వెలుగు ప్రతినిధి)

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల అన్నపురెడ్డిపల్లి గ్రామం ఒడ్డు బజారు లో ఇందిరమ్మ ఇండ్ల పథకం సర్వే లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పర్స వెంకట్ ,గ్రామ కార్యదర్శి %ంఎ% ఖాదర్ మియా, మాజీ సర్పంచ్ బోడ పద్మ, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు రుంజా శ్రీను,చింతం నరసింహ రావు,మండల కాంగ్రెస్ నాయకులు గుజ్జా పూర్ణ,దారవత్ వెంకటేశ్వర్లు, ఇనప నూరి జమలయ్య, నన్నే సాహెబ్, మద్ది కొమరయ్య, వెంకటేశ్వర్లు,పోతుగంటి రాంబాబు, చల్ల వెంకట రావు, సిద్దెల నవీన్, బడుగు ముత్తయ్య, పూడూరి శివ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు



# ఓటు కోసం వేట కాదేది మాకు సాటి

### సర్పంచ్ కావాలనే ఆలోచన తో గ్రామాల్లో మందు విందుల పరాకాష్ట

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

గ్రామ పంచాయతీ అభ్యున్నతి కోసం సర్పంచ్ గా పోటీలో ఉంటున్నా అంటూ గ్రామాల్లో మందు, విందులతో గ్రామ పంచాయతీలలో తాయిలాలుగ్రామ పంచాయతీలలో ఓటుకు నోటును నిరోదించాల్సిన ప్రభుత్వ ఉద్యోగులే భార్య, బంధువులను అభ్యర్థులుగా పెట్టి ఓట్లు కొనే ప్రయత్నంగ్రామ పంచాయతీలను ఆదర్శం చెయ్యాలి అని ఉద్దేశ్యం ఉన్నప్పుడు ఎటువంటి స్వలాభం ఆశించనప్పుడు ఈ ఓట్లు కొనే ప్రయత్నం ఎందుకోచదువుకున్న వారే నిర్లజ్జగా డబ్బులతో ఓట్లు కొనే ప్రయత్నం చేస్తు సభ్య సమాజానికి ఎం మెసేజ్ ఇస్తున్నట్టుఅయ్యప్ప స్వామి వారిని కూడ స్వలాభం కోసం ఉపయోగించుకుంటున్న కొంతమంది స్వార్థ నాయకులుగత ఐదు సంవత్సరాల నుండి అయ్యప్ప గుర్తుకు రాలేదా అని చర్చించుకుంటున్న ప్రజలు గత ఐదు సంవత్సరాల్లో కాలంలో గుర్తుకురాని క్రిస్మస్ పండగలు ఇప్పుడు గుర్తుకొస్తున్నాయి తెలంగాణలో మరోసారి ఎన్నికల పండగ రాబోతుంది. త్వరలోనే స్థానిక సంస్థలైన సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి.దగ్గర్లోనే గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు జరగనున్నాయి అనే కొన్ని వార్తలు నడుస్తున్న నేపథ్యంలో కొంతమంది ఆశవాహులు ఓట్లు కొనడానికి పడుతున్న పాట్లు చూసి ప్రజలు ఔరా అంటు నోటి మీద వేలు వేసుకుంటున్నారు. ఎందుకంటే వారు చేసే కార్యక్రమాలు అన్ని ఇన్ని కావు మరి ఇన్నాళ్లు గ్రామం వంక కనీసం చూడని వ్యక్తులు ఒక్కసారిగా సర్పంచ్ ఎన్నికలు దగ్గరికి వస్తున్న తరుణంలో గ్రామాన్ని విడిచి పెట్టడం లేదు అంటే నమ్మాలి మరి. ఎట్టి పరిస్థితిలలో ఈ సారి జరిగే సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ సాబ్ అని పిలిపించుకోవాలా అనే కూతుహలంతో చెయ్యని పనులు లేవు తొక్కని గడప లేదంటే నమ్మశక్యం కావడం లేదు వారే నా వీరు అనే అనుమానాలు కలుగక మానదు.లిసర్పంచ్ కావాలనే ఆలోచన తో గ్రామాల్లో మందు విందుల పరాకాష్టసర్పంచ్ అని పిలిపించు కోవాలి అనే కూతుహలంతో గ్రామాల్లో మందును ఎరులై పారెలా పారిస్తున్నారు.తన మన అనే తారతమ్యం అస్సలు చూపడం లేదు మనిషి కనిపిస్తే చాలు అడగక పోతే అమ్మ కూడ పెట్టదు అనే నానుడి మర్చిపోయేలా అడగకుండానే మందు అడిగితే విందు అన్నట్టు తయారు చేస్తున్నారు. ఇక ఊర్లో కొంతమంది యువకుల్ని వెంట బెట్టుకుని నేనే గెలుస్తున్న నన్ను సర్పంచ్ అని పిలవాలి అని ముందే పిలిపించుకుని ఆనందంలో తడిసి ముద్దలుతున్నారట. సర్పంచ్ సార్ అని పిలిస్తే చాలంట సారు వారికి ఎక్కడ లేని సంతోషం కలిగి అలా పిలిచినా వ్యక్తి ఏమడిగినా కాదనడం లేదంట సారు.నేను గెలిస్తే గ్రామాన్ని అభివృద్ధిలో ఎక్కడికో తీసుకోని వెళ్తాను అస్సలు మీరు గ్రామ పంచాయతీ చరిత్రలో ఇలాంటి అభివృద్ధి కలలో కూడ చూసి ఉండరు అని కలల ప్రపంచంలో ప్రజల్ని తీసుకోని వెళ్తున్నారట. మా ఇంటిల్లిపాధి ఉద్యోగస్థులమే కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు వచ్చిన రాకపోయినా మా సొంత ఖర్చులతో గ్రామ పంచాయతీని ఎక్కడికో తీసుకోని పోతాము అని ప్రగల్బాలు పలుకుతున్నారు అని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

గ్రామ పంచాయతీలలో ఓటుకు నోటును నిరోదించాల్సిన ప్రభుత్వ ఉద్యోగులే భార్య, బంధువులను అభ్యర్థులుగా పెట్టి ఓట్లు కొనే ప్రయత్నం ఇకపోతే బాధ్యతయుత ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న కొంతమంది మహానుభావులైతే ఏకంగా వారి భార్యమణినో లేకపోతే బంధువులనో అభ్యర్థులుగా పెట్టి ప్రజల్ని ఇప్పటి నుండే ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారు. అస్సలు ఓటుకు నోటు, ఓటుకు మందు, ఓటుకు విందు ఓటుకు బొ..అని ఇలా ప్రలోబాలు తప్పు చెప్పాల్సిన సర్కారు నౌకర్లే ఈ అన్నింటికీ మూల పురుషులు ఔతున్నారు. ఇక బాధ్యత యూత ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ ప్రజల్ని బాధ్యతగా, ధర్మంగా మీకు నచ్చిన అభ్యర్థికి ఓటు వెయ్యాలి, ఓటు అమ్ముకోవద్దు,ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి అని చెప్పాల్సిన వారే అన్ని హద్దులు మిరి అన్ని ప్రాలోబాలకు గురి చేసి ప్రజల్ని లొంగదిసుకొని లాభం పొందాలని ఆలోచన చెయ్యడం ఎంత వరకు సబబు అని గ్రామాల్లో కూలి పనులకు వెళ్లే వారు కథలు కథలు గా మాట్లాడుకుంటున్నారట.ఆ ఉద్యోగికి నిజంగా గ్రామం మీద అంతా ప్రేమ ఉంటె నిజాయితీగా గెలవాలి కదా ఇలా సాయంత్రం అయితే చాలు గ్రామాన్ని మందులో ముంచడం దేనికి అని నిలదిస్తున్నారట. అయినా నిజంగా గ్రామ పంచాయతీ పై అభిమానం ఉంటె ప్రలోబాలు పెట్టే ప్రయత్నం ఎందుకు చెయ్యాలి అని నిజాయితీగా గెలవాలి కానీ ఇవేం దిక్కుమాలిన పనులు అని గుసగుసలు వినిపించడం మొదలయ్యాయి గ్రామాల్లో.చదువుకున్న వారే నిర్లజ్జగా డబ్బులతో ఓట్లు కొనే ప్రయత్నం చేస్తు సభ్య సమాజానికి ఎం మెసేజ్ ఇస్తున్నట్టు? ఓటు విలువ తెలిపి,ఓటు ఉన్నతి గురించి చెప్పి దేశంలో ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే మన సామాజిక, ఆర్థిక లక్ష్యాల సాధనకు రాజ్యాంగ పద్ధతులను ఉపయోగించాలి. రక్తపాత విప్లవాలను విడనాడాలి. సత్యాగ్రహం, శాసనోల్లంఘన, సహాయ నిరాకరణ వంటి పద్ధతులు మానుకోవాలి. ఆర్థిక, సామాజిక లక్ష్యాల సాధనకు రాజ్యాంగబద్ధమైన విధానాలు మన ముందున్నప్పుడు తద్విరుద్ధమైన పద్ధతులు అక్కర్లేదు.అరాచక విధానాలను ఎంత త్వరగా విడనాడితే అంత మంచిది'దాదాపు రెండు వందల ఏళ్లపాటు దేశాన్ని పాలించిన తెల్లవారిపై పోరాటంలో భాగంగా మన జాతీయోద్యమ నేతలు శాసనోల్లంఘన, సహాయ నిరాకరణ వంటి అనేక పోరాట రూపాలను ఆశ్రయించారు. అయితే, అవన్నీ పరపీడన పరాయణత్వాన్ని వదిలించుకునే మార్గాలు మాత్రమేనని స్వపరిపాలనలో రాజ్యాంగం ప్రసాదించిన పోరాట రూపాల్లోనే అసమ్మతిని తెలియజేయాలని అంబేద్కర్ రాజ్యాంగ పరిషత్ చివరి సమావేశంలో సూచించారు.ఇలా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు చెప్పిన ప్రజా స్వామ్య మాటలు ప్రజలకు చెప్పి వారిలో మార్పు తీసుకోని వచ్చి ప్రజల్ని మార్చి ఓటు విలువలు తెలియజేసి సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలి చెప్పాల్సిన వారే ప్రజల్ని ఏమార్చి ఓటు పొంది లాభం పొందాలని అనుకోవడం దురదృష్టకరం.అయ్యప్ప స్వామి వారిని కూడ స్వలాభం కోసం ఉపయోగించుకుంటున్న కొంతమంది స్వార్థ నాయకులు ఇక మేము ఓటర్లను ఆకర్శించే క్రమంలో మాకేది కాదు సాటి అన్నట్టు గ్రామాల్లో అయ్యప్ప స్వామి భక్తులు, మాల దారులను కూడ విడిచి పెట్టడం లేదు కొంతమంది స్వార్థ పూరిత నాయకులు అయ్యప్ప భక్తుల మాల ధారణ నుండి మొదలు పెడితే చివరి ఘట్టం శబరి మల వెళ్లెవరకు మి పూర్తి ఖర్చులు మేము భరిస్తాం కేవలం మీరు మా వెంట మద్దతుగా ఉంటె చాలు అని అంటున్నారట అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం గ్రామ ప్రజల మన్ననలు పొందడానికి గ్రామాల్లో పెద్ద ఎత్తున భారీ ఖర్చులతో పడి పూజ, అన్నదానం కార్యక్రమాలు చూసి సర్పంచ్ ఎన్నికలు ఐదు సంవత్సరాలకు కాకుండా ఏడాదికి ఒ సారి వస్తే బాగుండు అని కొంతమంది ఈ రాజనీతి కుట్రలు గమనించిన మాల దారులు మాట్లాడుకుని నవ్వుకుంటున్న సందర్భాలు లేకపోలేదు.ఈ మాయ దారి ప్రేమ ను చూస్తున్న ప్రజలు గత ఐదు సంవత్సరాలనుండి కూడ అయ్యప్ప మాల దారులు మాల వేసుకుంటున్నారు కానీ ఎన్నడూ ఇంతటి పడి పూజ, అన్నదాన కార్యక్రమం చూడలేదు ఈ ఏడాది ఇలా అమితామైనా ధన ప్రేమ చుస్తే ఆశ్చర్యం కలిసిగిస్తుంది అని చెప్పుకుంటూ ఇదేనేమో రాజకీయం అంటే అంటూ నోటి మీద వేలు వేసుకుంటున్నారు.ఓటు విలువ తెలుసుకో గ్రామ యువత ఒక్క ఓటుతో కూలిన ప్రభుత్వాలుఎన్నికల్లో అనేక మంది అభ్యర్థులు ఒక్క ఓటుతో ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయి. పలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వాస పరీక్షలో ఒక్క ఓటుతో ఓడిపోయిన అరుదైన సంఘటనలు చరిత్రలో లేకపోలేదు. గత 2008లో రాజస్థాన్ శాసనసభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేసులో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి సీపీ జోషీకి 62,215 ఓట్లు వచ్చాయి. సమీప ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి కళ్యాణ్ సింగ్‌కి 62,216 ఓట్లు వచ్చాయి. అయితే, కొందరు టెండర్ ఓటు వేశారని కోర్టు దాకా వెళ్లడంతో తిరిగి లెక్కించగా ఇద్దరికీ సమానంగా ఓట్లు వచ్చాయి. దీంతో డ్రా తీయడంతో బీజేపీ అభ్యర్థి కళ్యాణ్ సింగ్‌ను గెలుపు వరించింది.అదేవిధంగా 2004లో కర్నాటకలోని సంతేమరహళ్ళి స్థానంలో జరిగిన ఎన్నికల్లో జేడీఎస్ అభ్యర్థి కృష్ణమూర్తికి 40,751 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి ఆర్. ధృవ్‌నారాయణ్‌కు 40,752 ఓట్లు వచ్చాయి. ఒక్క ఓటుతో కృష్ణమూర్తి ఓటమిపాలయ్యారు. అందుకే ఒక్క ఓటు కూడా ఎంతో విలువైనదేనని కాబట్టి గ్రామ యువత చేతిలో గ్రామ పంచాయతీ ని ఎలా ఉంచాలి అనే గురూతర బాధ్యత రాజ్యాంగం కల్పించింది కాబట్టి ఓటు బాధ్యత తెలుసుకొని బాధ్యతగా ఓటు వేసి గ్రామ పంచాయతీ ని మీరు అనుకున్న విధంగా అభివృద్ధి పదంలో తీసుకోని పోతారో లేకపోతే గ్రామ పంచాయతీ ఎటు పోతే మాకేంటి నా ఒక్క ఓటుతో ఏమవుతుంది అని ప్రలోభాలకు లొంగి బాధ్యత రాహిత్యంగా ఉంటారో మి ఇష్టం.






## కరీంనగర్ పోలీస్ సిబ్బందిని అభినందించిన అభిషేక్ మహంతి ఐ పి ఎస్

తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 13

కరీంనగర్ లో బుధవారం పెళ్లి వేడుకక హాజరై తిరుగు ప్రయాణంలో 10 తులాల బంగారు ఆభరణాల కలిగిన బ్యాగును పోగొట్టుకున్న బాధితురాలైన జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం బొమ్మన గ్రామానికి చెందిన హేమశ్రీ ఆభరణాలను గుర్తించి పట్టుకుని, బాధితురాలికి అందించిన ఘటనలో కృషి చేసిన కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్,అతని సిబ్బంది అయిన క్రైమ్ కానిస్టేబుళ్లు కుమార్, సంపత్ లను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి శుక్రవారం రోజు ప్రత్యేకంగా అభినందించి వారికి ప్రశాంస పత్రాలు అందజేసారు..కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ డివిజన్ ఏసీపీ గోపతి నరేందర్ పాల్గొన్నారు.



## మందమర్రిలో పిండిగిర్నిల రేట్ల పెంపు ప్రజలు సహకరించాలని సంఘ సభ్యుల విజ్ఞప్తి

డిసెంబర్ 13 తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో

మంచిర్యాల జిల్లా మందమర్రి లోని పిండి గిర్ని నిర్వాహకులు పెరిగిన రేట్లను దృష్టిలో ఉంచుకొని ఎన్నో సంవత్సరాల నుండి కొనసాగుతున్న రేట్లను కొంత మేరకు పెంచుతున్నట్లు పత్రికలకు పంపిన సమాచారంలో పేర్కొన్నారు శుక్రవారం తామంతా సమావేశం ఏర్పాటు చేసుకొని అన్ని సలకుల రేట్లు పెరిగినందున పాత రేట్లను ఎన్నో సంవత్సరాలుగా కొనసాగిస్తుంటే తాము ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నామని గత్యంతరం లేక రేపటినుండి కొంతమేర తమ రేట్లను పెంచుతున్నమని తమ విన్నపాన్ని సహృదయంతో అర్థం చేసుకొని ప్రజలంతా తమకు ఎప్పటిలాగే సహకరించాల్సిందిగా తెలిపారు.

## మహిళలకు చట్టాల పైన అవగాహన సదస్సు

తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 13

ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి.శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు . ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణలో అసిఫాబాద్ డివిజన్ పరిధిలో వాంకిడి మండల్ బండార ఇందని విలేజ్ లో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా షీటీం ఇంచార్జి సునీత మాట్లాడుతూ, మహిళలపై హింస , ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద ఫోన్ నంబర్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేష్ బాబు ఇన్చార్జి ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ సిబ్బంది, షీ టీం సభ్యులు శ్రీలత మరియు సప్న పాల్గొన్నారు.

# అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిపై విపక్షాలు అభిశంసన తీర్మానం

### వీహెచ్ పీ కార్యక్రమంలో వివాదస్పద వ్యాఖ్యల నేపధ్యం.

### రాజ్యసభ సెక్రటరీ జనరల్?కు నోటీసులు అందజేత

**అలహాబాద్,డిసెంబర్ 13 తెలుగు వెలుగు:**

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్‌పై ప్రతిపక్ష పార్టీలు అభిశంసన తీర్మానాన్ని రాజ్యసభలో ప్రవేశపెట్టాయి. ఇటీవల జరిగిన వీహెచ్?పీ కార్యక్రమంలో ఆయన వివాదస్పద వ్యాఖ్యలు చేశారని రాజ్యసభ సెక్రటరీ జనరల్?కు నోటీసును అందించాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్?పై అభిశంసన తీర్మానాన్ని ప్రతిపాదించడానికి సంబంధించిన నోటీసుపై కపిల్ సిబల్, దిగ్విజయ్ సింగ్, జాన్ బ్రిట్టాస్, మనోజ్ కుమార్ ఝా, చిదంబరం, రణ్ దీప్ సుర్జేవాలా, ప్రమోద్ తివారీ, జైరాం రమేశ్, ముకుల్ వాస్నిక్, నాసీర్ హుస్సేన్, రాఘవ్ చద్దా, సంజయ్ సింగ్, రేణుకా చౌదరి సహా 55 మంది ప్రతిపక్ష ఎంపీలు సంతకం చేశారు. వీరందరూ కలిసి రాజ్యసభ సెక్రటరీ జనరల్ ను సభా కార్యక్రమాలు ప్రారంభానికి ముందు కలిశారు. ఈ క్రమంలో అభిశంసన నోటీసును అందజేశారు. న్యాయమూర్తుల (విచారణ) చట్టం 1968, రాజ్యాంగంలోని ఆర్టికల్ 218 కింద ఈ తీర్మానానికి సంబంధించిన నోటీసును సమర్పించారు. విశ్వ హిందూ పరిషత్ నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని నోటీసులో విపక్ష సభ్యులు ఆరోపించారు. ద్వేషపూరిత ప్రసంగం, మత సామరస్యాన్ని దెబ్బతీసే చర్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. న్యాయమూర్తి మైనారిటీలను లక్ష్యంగా చేసుకున్నారని, వారిపై పక్షపాతం చూపించారని తెలిపారు. "జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ ఉమ్మడి పౌరస్మృతికి సంబంధించిన విషయాలపై రాజకీయంగా మాట్లాడారు. బహిరంగంగా తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇలా చేయడం న్యాయవ్యవస్థను ఉల్లంఘించినట్లే. జస్టిస్ శేఖర్ కుమార్ చేసిన బహిరంగ వ్యాఖ్యలు రెచ్చగొట్టేవిగా ఉన్నాయి. అలాగే పక్షపాతంతో కూడుకున్నవి" అని నోటీసులో పేర్కొన్నారు. "దేశంలోని మెజారిటీ ప్రజల ఇష్టానికి అనుగుణంగా భారత్ పనిచేస్తుందని జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ అన్నారు. ఆయన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ(ఈ) కింద పొందుపరచిన ఆదేశిక సూత్రాలను ఉల్లంఘించారు. ఆయన వ్యాఖ్యలు వివిధ మతాలు, మత సమూహాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహిస్తున్నాయి. రాజ్యాంగంలోని లౌకిక నీతిని ఉల్లంఘిస్తున్నాయి. ఈ నోటీసును ఆమోదించాలని రాజ్యసభ ఛైర్మన్ ను విజ్ఞప్తి చేస్తున్నాం. 1968 న్యాయమూర్తుల (విచారణ) చట్టం ప్రకారం భారత రాష్ట్రపతికి ఈ నోటీసును పంపాలి. ద్వేషపూరిత ప్రసంగం, న్యాయ ఉల్లంఘనల ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని రాజ్యసభ ఛైర్మన్ ను అభ్యర్థిస్తున్నాం. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి పదవి నుంచి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ కు తొలగించాలి. " అని అభిశంసన నోటీసులో విపక్ష సభ్యులు పేర్కొన్నారు. డిసెంబర్ 8న జరిగిన వీహెచ్?పీ కార్యక్రమంలో జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి పౌరస్మృతి ప్రధాన లక్ష్యం సామాజిక సామరస్యం, లింగ సమానత్వం, లౌకికవాదాన్ని ప్రోత్సహించడమేనని అన్నారు. అలాగే మెజారిటీ ప్రజల అభీష్టం మేరకే చట్టం నడుచుకోవాలని వ్యాఖ్యానించారు. దీంతో ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ క్రమంలో ఈ ఘటనపై నివేదిక సమర్పించాలని హైకోర్టును సుప్రీం కోర్టు మంగళవారం ఆదేశించింది.



# అల్లు అర్జున్ అరెస్ట్ అక్రమం

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్,డిసెంబర్13తెలుగు వెలుగు:**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. జాతీయ పురస్కారం అందుకున్న స్టార్‌ను అరెస్టు చేయడం పాలకుల అభద్రతా భావానికి ఇది పరాకాష్ట అని విమర్శించారు. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట బాధితులకు పూర్తిగా సానుభూతి తెలుపుతాను.. కానీ ఘటనలో నిజంగా తప్పు చేసింది ఎవరని కేటీఆర్ ప్రశ్నించారు. ఘటనకు నేరుగా బాధ్యుడు కానీ అల్లు అర్జున్‌ను సాధారణ నేరగాడిలా ట్రీట్ చేయడం సరికాదని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ తీవ్ర చర్యను ఖండిస్తున్నానని తెలిపారు. హైడ్రా కూల్చివేతలతో ఇద్దరి చావుకు బాధ్యుడైన రేవంత్ రెడ్డిని కూడా ఇదే లాజిక్‌తో అరెస్టు చేయాలని సూచించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన కేసులో ఇవాళ ఉదయం అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఆయనపై అల్లు అర్జున్‌పై బీఎన్ఎస్ 118 (1), బీఎన్ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. 105 సెక్షన్ (నాన్ బెయిలబుల్ కేసు) కింద ఐదు నుంచి పదేళ్లు జైలు శిక్ష పడే అవకాశమున్నట్టు తెలుస్తోంది.





# రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బాంబు బెదిరింపు

### ఆర్బీఐను పేల్చేస్తామంటూ బెదిరింపు మెయిల్

### అప్రమత్తమైన పోలీసులు.. విచారణ మొదలు

**న్యూఢిల్లీ,డిసెంబర్13తెలుగు వెలుగు:**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)కి బాంబు బెదిరింపు వచ్చింది. బ్యాంకును పేల్చివేస్తామంటూ బెదిరింపు మెయిల్ రావడంతో తీవ్ర కలకలం రేగింది. %=దీ×% అధికారిక వెబ్‌సైట్‌లో రష్యన్ భాషలో బెదిరింపులు వచ్చినట్లు ఒక ఇమెయిల్ వచ్చింది. ఆర్బీఐకి బెదిరింపుతో అప్రమత్తమైన పోలీసులు విచారణ చేపట్టారు. ఆర్బీఐని బాంబుతో పేల్చివేస్తామని మెయిల్‌లో పేర్కొన్నారు. ఘటనపై సమాచారం అందిన వెంటనే మాతా రమాబాయి మార్గ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ముంబై పోలీసులు తెలిపారు. నెల వ్యవధిలో ఇలాంటి సంఘటన జరగడం ఇది రెండోసారి.గతంలో కూడా ఆర్బీఐకి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ ఏడాది నవంబర్‌లోనే ఆర్బీఐ కస్టమర్ కేర్ విభాగానికి బెదిరింపు కాల్ వచ్చింది. ఉదయం 10 గంటలకు కాల్ వచ్చింది. తాను లష్కరే తోయిబా సీఈఓ అని బ్యాంకును పేల్చేస్తామంటూ బెదిరించాడు.ఈరోజు తెల్లవారుజామున, ఢిల్లీలోని 6 ప్రముఖ పాఠశాలలకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. పాఠశాలలకు ఇమెయిల్ ద్వారా ఈ బెదిరింపు వచ్చింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అయితే అనుమానాస్పదంగా ఏమీ లభించలేదని ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఢిల్లీలోని ఈస్ట్ ఆఫ్ కైలాష్ %ఞూ%, సల్వాన్ స్కూల్, మోడ్రన్ స్కూల్ మరియు కేంబ్రిడ్జ్ స్కూల్‌లకు ఇ-మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. పోలీసులు నాలుగు పాఠశాలలకు చేరుకుని విచారణ ప్రారంభించారు.




# హైదరాబాద్‌లోనే అత్యధికంగా కారు ప్రమాదాలు

### మెట్రో నగరాల్లో అత్యధికంగా ప్రమాదాలు

### వాహన బీమా సంస్థ ఆకో యాక్సిడెంట్ ఇండెక్స్ నివేదికలో వెల్లడి

**హైదరాబాద్,డిసెంబర్ 13తెలుగు వెలుగు:**

దేశవ్యాప్తంగా మెట్రో నగరాల్లో గత రెండేళ్లలో హైదరాబాద్? మహానగరంలో అత్యధిక కారు ప్రమాదాలు జరిగినట్లు ప్రముఖ వాహన బీమా సంస్థ ఆకో యాక్సిడెంట్? ఇండెక్స్? - 2024 పేరుతో తాజాగా నివేదికను విడుదల చేసింది. ఆ తర్వాతి స్థానాల్లో వరుసగా దేశ రాజధాని దిల్లీ, పుణె, బెంగళూరు, కోల్?కతా, ముంబయి, చెన్నై, అహ్మదాబాద్? నగరాలున్నాయని నివేదికలో పేర్కొంది. ఆ నివేదికలో ప్రస్తావించిన ప్రధానాంశాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం. దేశవ్యాప్తంగా 78 శాతం రోడ్డు ప్రమాదాలు మెట్రో నగరాల్లోనే జరుగుతున్నాయి. 2022లో అత్యధిక కారు ప్రమాదాల్లో దిల్లీ మొదటి స్థానంలో ఉంటే ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంది. దిల్లీలో పోల్చుకుంటే హైదరాబాద్‌లో 46శాతం కార్లు తక్కువ. అయినా గత రెండేళ్లలో హైదరాబాద్‌లోనే ఎక్కువగా ప్రమాదాలు జరిగాయి. హైదరాబాద్‌లో ప్రమాదాలను ఎక్కువ ఆస్కారమున్న ప్రాంతంగా మియాపూర్ నిలిచింది. దేశవ్యాప్తంగా ఆరో స్థానంలో ఉంది. బెంగళూరులోని బొమ్మనహళ్లి, దిల్లీలోని నోయిడా, పుణెలోని మరుంజి, ముంబయిలోని మిరారోడ్, చెన్నైలోని మెడవక్కం ప్రాంతాలు మొదటి 5స్థానాల్లో ఉన్నాయి. జంతువుల కారణంగా జరిగే గమనిస్తే శునకాలతో 62%, ఆవులతో 29%, బర్రెలతో 4%, కోతులతో 3%, మేకలతో 1% చొప్పున ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోవైపు హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా నగర శివార్లలో ప్రమాదాలు జరుగుతున్నాయి. అతివేగం, నిద్రలేమి, డ్రైవింగ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం ఇందుకు కారణాలుగా తెలుస్తున్నాయి. అలాగే మెట్రో నగరాలు ఎప్పుడు రద్దీగా ఉంటాయి. ఉరుకులు పరుగుల సాగే రోడ్లపై ఎటు నుంచి ఎవరూ వస్తారో తెలియకపోవడం లాంటివి కూడా కారణాలుగా చెప్పుకోవచ్చు. చలికాలం కావడంతో తెల్లవారుజామున పొగమంచు కురుస్తుంటుంది. దీంతో రోడ్లపై ఏం వస్తున్నాయో లేదో అన్నది దగ్గరకి వస్తే కానీ తెలియదు. ఈ కారణంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఎక్కువే. అందుకు వాహనాలు నడిపించే వారు తగిన జాగ్రత్తలు పాటించాలని పోలీసులు చెబుతున్నారు. సూర్యోదయం అయ్యాకే రోడ్లపైకి రావాలని సూచిస్తున్నారు. పొగమంచు తగ్గిన తర్వాత ప్రయాణాలు చేయడం శ్రేయస్కరం అని అంటున్నారు.



# ఈనెల 29న కొమురవెల్లి మల్లన్న కల్యాణం

### 19 జనవరి 2025 నుంచి జాతర ప్రారంభం

### 10 ఆదివారాలపాటు కొనసాగనున్న జాతర

### రాష్ట్ర దేవాదాయశాఖ నిర్ణయం

**చేర్యాల,డిసెంబర్ 13తెలుగు వెలుగు:**

సిద్దిపేట జిల్లా చేర్యాలలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామివారి కల్యాణం, జాతరలను వైభోవంగా నిర్ణయించాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. వేలాదిగా జాతరకు తరలివచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకుని ఏ చిన్న పొరపాటు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గురువారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ లో మంత్రి సురేఖ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ%ొ% గత సంవత్సరం కంటే మరింత వైభవోపేతంగా మల్లికార్జున స్వామివారి కల్యాణం, జాతరను నిర్వహించనున్నట్లు తెలిపారు.డిసెంబర్ 29 ఉదయం 10.45 గంటలకు మల్లికార్జున స్వామి వారి కల్యాణం జరగనుంది. జనవరి 19 నుంచి 10 వారాలపాటు మార్చి 23 వరకు జాతరను నిర్వహించేందుకు నిర్ణయించినట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. ఈ దిశగా భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో పెట్టుకుని కల్యాణ వేదికను విశాలంగా తీర్చిదిద్దాలని ఈవోను మంత్రి సురేఖ ఆదేశించారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, అమ్మవార్లు బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మలకు కిరీటాల తయారీ పనులపై ఆరా తీశారు. రూ. 9.776 కోట్లు ఎస్డిఎఫ్ నిధులు, రూ. 36.18 కోట్ల దేవాదాయ శాఖ నిధులతో చేపడుతున్న కార్యక్రమాలను ఈవో.. మంత్రికి వివరించారు. కిరీటాల తయారీ పనుల పురోగతిలో వున్నట్లు తెలిపారు. భక్తుల క్యూలైన్లు, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, సిసి కెమరాల నిఘా, వివిఐపిలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండేలా చూడాలని మంత్రి సురేఖ దిశానిర్దేశం చేశారు. జాతర సమయానికి వేసవి కాలం రానుండటంతో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, నడిచే మార్గాల్లో మ్యాట్లు, వృద్ధులు, వికలాంగులు, గర్భిణులకు బ్యాటరీ వాహనాలు తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను సంపూర్ణంగా నిషేధించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రసాదం తయారీలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటించాలని మంత్రి అధికారులకు సూచించారు. జాతర జరుగుతున్నన్ని రోజులు సాయంత్రాల్లో కళాబృందాలచే ఒగ్గుకథ వంటి జానపద కళారూపాలను ప్రదర్శించేలా సాంస్కృతిక శాఖకు ఆదేశాలివ్వాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. కల్యాణోత్సవానికి వారం రోజుల ముందే సర్వసన్నద్ధంగా వుండేలా కార్యాచరణను వెంటనే అమలుపరచాలని సూచించారు.కల్యాణంతో పాటు, జాతర జరిగినన్ని రోజుల దేవాలయాన్ని దేదీప్యమానంగా ముస్తాబు చేయడంతో పాటు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.



# మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురు

### ముందస్తు బెయిల్ పిటిషన్ వాయిదా

### జర్నలిస్టుపై దాడి ఘటనలో కేసు నమోదు

**హైదరాబాద్,డిసెంబర్ 13తెలుగు వెలుగు:**

నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురైంది. జర్నలిస్టుపై దాడి ఘటనలో మోహన్‌బాబు వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్?పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం తిరస్కరించింది. జల్?పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద జరిగిన ఘర్షణపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన పిటిషన్ వేశారు. అయితే మోహన్‌బాబు అభ్యర్థనను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం గురువారానికి వాయిదా వేసింది.



# శంకర్‌పల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా సమరంరెడ్డి

**శంకర్‌పల్లి మున్సిపల్ డిసెంబర్ 13 తెలుగు వెలుగు**



శంకర్‌పల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా సమరంరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఐ సమరం రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మున్సిపల్, మండలంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. చట్టాన్ని ఎవరైనా చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రోడ్డు విస్తరణ బాధితులకు ఇళ్ల స్థలాలు

**తెలుగు వెలుగు పెబ్బేర్**

రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి న్యాయం చేస్తామని మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కర్ణశ్రీ సాయినాథ్ అన్నారు ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా పెబ్బేర్ లో ఇండ్లు కూల్పోయిన బాధితులతో మున్సిపల్ పాలకవర్గం సమక్షంలో పి జెపి కెనాల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాన్ని ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు అందించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాక సానుకూలించి పెబ్బేర్ లో వివరాలను సేకరించి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.వెంటనే జాబితా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు, నష్టపోయిన వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్-ఛైర్మన్ కర్రెస్వామి,కమిషనర్ గణేష్ బాబు,కౌన్సిలర్లు పార్వతి, మహేందర్ గౌడ్,చిన్న ఎల్లారెడ్డి,సింగల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు,మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు వనం రాములు,పట్టణ అధ్యక్షుడు దిలిప్ రెడ్డి,బి ఆర్ ఎస్ యువనాయకులు సహదేవుడు,శ్రీను,మూర్తి,గోవింద్,సత్యం,మధు,రమేష్ తదితరులు పాల్గొన్నారు...



# కరీంనగర్ బి.ఆర్.అంబెద్కర్ స్టేడియం లో స్కేటింగ్ రింగ్ బాడ్మింటన్ కోర్టు లీజు కొరకు "బిడ్ టెండర్ నోటిఫికేషన్ "

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 13**

జిల్లా కాలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా యువజన క్రీడా శాఖ అద్వర్యంలో నిర్వహించబడుతున్నటు వంటి స్కేటింగ్ రింగ్ బాడ్మింటన్ కోర్టు రెండు (2) సంవత్సరాల లీజు కొరకు "బీ ఐ డి టెండర్ నోటిఫికేషన్ " ఇవ్వడమైంది. బిడ్ దాఖలు చేయుట కొరకు 2.000/- (నాన్- రిఫెన్ టేబుల్ )రెండు వేల రూపాయలు డీడీ రూపం లో "డాక్ట్రిక్ట్ కలెక్టర్ అండ్ చైర్మన్ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ , కరీంనగర్ " పేరు పై తీసి , సంబంధిత బిడ్ పత్రాలతో తేది 13.12. 2024 నుండి 20.12.2024 మధ్యాహ్నం 2 గంటల లోపు డా .బి.అర్ అంబెడ్కర్ స్టేడియం లో గల జిల్లా యువజనక్రీడా శాఖ కార్యాలయం లో సమర్పించగలరు. బీ ఐ డి కీ సంబంధించిన పత్రాలు తేది 20.12.2024 సాయంత్రం 4 గంటలకు "కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ " లో తెరవబడును.లీజు వివరాలు - స్కేటింగ్ రింగ్ నెలకి 50,000/- రూపాయలు 1.50,000/- రూపాయలు "సెక్యూరిటీ డిపాజిట్ ".2) బ్యాడ్మింటన్ కోర్టు నెలకి 1.50,000/- రూపాయలు 5,00,000/- రూపాయలు" సెక్యూరిటీ డిపాజిట్ "



# స్వామివారిని దర్శనానికి 24 గంటల సమయం

**తిరుమల,డిసెంబర్ 13 తెలుగు వెలుగు:**

కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తిరుమలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా 21 కంపార్టుమెంట్లలో స్వామివారి దర్శనానికి వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులు దర్శించుకోవడానికి 24 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 61,178 మంది భక్తులు దర్శించుకోగా 22,464 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.85 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.



# పుష్ప అరెస్ట్‌తో చిత్ర పరిశ్రమ షాక్

## షూటింగ్ రద్దు చేసుకుని అల్లు ఇంటికి మెగా బ్రదర్స్

**హైదరాబాద్,డిసెంబర్13తెలుగు వెలుగు:**

అల్లు అర్జున్ అరెస్టుతో ఒక్కసారిగా సినిమా పరిశ్రమల్రో కుదుపు వచ్చింది. ఆయన అరెస్టు అయిన సంగతి తెలుసుకున్న వారంతా స్పందిస్తున్నారు. మరోవైపు మెగా స్టార్ చిరంజీవి తన షూటింగ్స్ రద్దు చేసుకున్నారు. విశ్వంభర షూటింగ్‌లో ఉన్న మెగాస్టార్ చిరంజీవి సెట్ నుంచి నేరుగా అల్లు అర్జున్ ఇంటికి చేరుకున్నారు. మొదట హాస్పిటల్‌కు, లేక నాంపల్లి కోర్టుకు వస్తారని ప్రచారం జరిగింది. అల్లు అర్జున్ ను వైద్య పరీక్షల కోసం గాంధీ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. అదే సమయంలో ఇటు చిరంజీవి తన షూటింగ్ రద్దు చేసుకుని అల్లు అర్జున్ ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మెగా బ్రదర్ నాగబాబు కూడా అల్లు అర్జున్ నివాసానికి చేరుకున్నారు. చిరంజీవి, నాగబాబు ఇద్దరూ అల్లు అర్జున్ కుటుంబసభ్యులతో సమావేశం అయ్యారు.



# శభాష్ గుకేశ్... కల నిజమైంది!

**తెలుగు వెలుగు ప్రతినిధి**

చెన్నైకి చెందిన ప్దదెనిమిదేళ్ల గుకేశ్ దొమ్మరాజు ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ సాధించిన అతి పిన్న వయస్కుడిగా అవతరించాడు. దొమ్మరాజు ఇప్పుడు ప్రపంచ చెస్ కింగ్. సింగపూర్ లో జరిగిన టోర్నీలో హోరాహోరీగా సాగిన 14వ రౌండ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ డింగ్ లిరెన్‌ను ఓడించాడు. గుకేశ్ మొత్తంగా 7.5 పాయింట్లతో ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు. ఇప్పుడు దేశం మొత్తం ఈ కుర్రాడి గురించే మాట్లాడుకుంటోంది. గుకేశ్‌కి ఇది తొలి ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్. గెలిస్తే ఏం చేస్తారని సింగపూర్‌లో విలేకరులు అడిగిన ప్రశ్నకు.. 'నాకు తెలియదు,ముందుగా సంతోషిస్తాను' అని బదులిచ్చారు గుకేశ్.మరోవైపు, ఢిల్లీ నుంచి గల్లీ వరకు గుకేశ్‌పై అభినందనల వర్షం కురుస్తోంది. ఆయన సాధించిన విజయం చారిత్రకం, అసాధారణం అన్నారు ప్రధాని మోడీ. అతను దేశం గర్వపడేలా చేశాడని.. ఈ విజయం చెస్‌లో శక్తిమంతమైన దేశంగా భారత ముద్రను చాటిందని అభినందించారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. అతిపిన్న వయసులో ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ సొంతం చేసుకోవడం ద్వారా దొమ్మరాజు గుకేశ్ చరిత్ర సృష్టించారు. ఆయన తెలుగువాడు కావడం గర్వకారణం. 18 ఏళ్ల వయసులో ఈ ఘనత సాధించిన తొలివ్యక్తిగా గుకేశ్ నిలిచారు. అతడి ఘనతను యావత్తు దేశం ఆస్వాదిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరిన్ని అందుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షిచారు. ఇంకా ఈ జాబితాలో అనేక మంది ప్రముఖులు ఉన్నారు. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ , ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, మాజీ సీఎం జగన్ గుకేశ్ కు అభినందనలు తెలిపారు.గుకేశ్ తండ్రి పేరు రజనీకాంత్, ఈఎన్‌టీ సర్జన్‌గా పనిచేసేవారు. కుమారుడికి చెస్‌పై ఉన్న ఆసక్తిని గమనించిన రజనీకాంత్ 2017లో వైద్య వృత్తిని విడిచిపెట్టారు. గుకేశ్ తల్లి డాక్టర్ పద్మకుమారి మద్రాసు మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్. గుకేశ్ కుటుంబంలో మార్గనిర్దేశర చేయడానికి లేదా ఇన్‌స్పైర్ చేయడానికి చెస్ ప్లేయర్స్ ఎవరూ



# థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో హైడ్రామా

## పుష్ప హీరో అల్లు అర్జున్ అరెస్ట్

## నేరుగా చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలింపు

## పుష్ప అరెస్ట్‌పై సర్వత్రా నిరసనలు

## డ్రెస్ మార్చుకునే సమయం కూడా ఇవ్వలేదన్న అల్లు అర్జున్

**హైదరాబాద్,డిసెంబర్13తెలుగు వెలుగు:**

హైదరాబాద్‌లో హైడ్రామా చోటుచేసుకుంది. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో డిసెంబర్ 4న రాత్రి పుష్ప 2 ది రూల్ చిత్రం బెనిఫిట్ షో నేపథ్యంలో అల్లు అర్జున్ రాక సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి (39) అనే మహిళ మృతి చెందగా. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9)కు గాయాలైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో శ్రీతేజ్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు అల్లు అర్జున్‌పై ఇప్పటికే నమోదు చేయగా.. తాజాగా ఈ కేసులో చిక్కడ పల్లి పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేశారు. ఈ మేరకు అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పీఎస్‌కు తీసుకెళ్లారు. ఉదయం అల్లు అర్జున్ ఇంటికి చేరిన పోలీసులు అతడిని అరెస్ట్ చేసేందుకు రాగా, తండ్రి అల్లు అరవింద్ పోలీస్ జీపు ఎక్కేందుకు యత్నించారు. అయితే తండ్రిని ఆయన వారించారు. తానే వెళతానని వెళ్లారు. డ్రెస్ మార్చుకునేందుకు కూడా పోలీసులు సమయం ఇవ్వక పోవడంతో అల్లు అర్జున్ అసహనం వ్యక్తం చేశారు. భార్య స్నేహారెడ్డి ఆందోళనకు గురికాగా ఆమెను అల్లు అర్జున్ ఓదార్చారు. ఈ ఘటనలో పోలీసులు ఇటీవలే ముగ్గురిని అరెస్ట్ చేశారు. సెక్యూరిటీగార్డ్ సహా థియేటర్ యజమాన్యానికి చెందిన మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. అల్లు అర్జున్‌పై బీఎన్ఎస్ 118 (1), బీఎన్ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. 105 సెక్షన్ (నాన్ బెయిలబుల్ కేసు) కింద ఐదు నుంచి పదేళ్లు జైలు శిక్ష పడే అవకాశమున్నట్టు తెలుస్తోంది. కాగా ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన అల్లు అర్జున్ ఇప్పటికే ఆమె రూ.25 లక్షలు సాయం ప్రకటించాడు. ఆమె కుటుంబానికి అండగా నిలుస్తానని పేర్కొన్నాడు. కాగా చికడపల్లి పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలంటూ ఇప్పటికే థియేటర్ యాజమాన్యం, భాగస్వాములు పిటిషన్లు దాఖలు చేశారని తెలిసిందే. ఆ తర్వాత అల్లుఅర్జున్ కూడా పిటిషన్ దాఖలు చేశాడు. సినిమా విడుదల సందర్భంగా



థియేటర్లకు నటులు వెళ్తుంటారని, ఇది సహజంగా జరిగేదేనని తెలిపాడు. ఇదివరకు కూడా పలుమార్లు సినిమా ప్రదర్శనల సమయంలో తాను వెళ్లానని.. ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోలేదని అల్లు అర్జున్ తెలిపాడు. సంధ్య థియేటర్‌కు వెళ్లేముందు తాను థియేటర్ నిర్వాహకులకు, స్థానిక ఏసీపీ తదితర పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చినట్టు పేర్కొన్నారు. భద్రత కోసం ముందస్తుగా సమాచారం ఇచ్చామని.. ఇందులో తన నిర్లక్ష్యమేమీ లేదన్నాడు. తాను థియేటర్‌కు వెళ్లిన కారణంగానే తొకిసలాట జరిగిందని మృతురాలి భర్త ఫిర్యాదులో పేరొనడం సరికాదని అన్నాడు. ఎఫ్ఐఆర్‌లో పోలీసులు నమోదు చేసిన అభియోగాలేవీ తనకు వర్తించవని తెలిపారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని, విచారణ ప్రక్రియను నిలిపివేయాలని, ఈలోగా తనను అరెస్టు చేయకుండా ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నాడు అల్లు అర్జున్. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో తాజాగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై అల్లు అర్జున్ క్వాష్ పిటిషన్ వేశారు. ఈ ఘటనపై సర్వత్రా విమర్శలు చెలరేగుతున్నాయి.

# అల్లు అర్జున్ అరెస్ట్ అప్రజాస్వామికం

## బట్టలు కూడా వేసుకోనీయకపోవడం దారుణం

## మండిపడ్డ హోంశాఖ సహాయమంత్రి బండి

**న్యూఢిల్లీ,డిసెంబర్13తెలుగు వెలుగు:**

సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టుపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. జాతీయ అవార్డు గ్రహిత అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన తీరు సరైనది కాదని మండిపడ్డారు. నేరుగా బెడ్‌రూంలోకి వచ్చి అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. బట్టలు కూడా మార్చుకోనివ్వకుండా అరెస్టు చేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ భారత సినిమాకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చారని బండి సంజయ్ తెలిపారు. అలాంటి వ్యక్తితో కాస్త మర్యాదగా వ్యవహరించాల్సిందని అభిప్రాయపడ్డారు. సంధ్య థియేటర్‌లో తొక్కిసలాటలో ఓ మహిళ మృతి చెందడం నిజంగా విచారకరమని తెలిపారు. కానీ ఆ తొక్కిసలాట పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే జరిగిందని ఆరోపించారు. పుష్ప ది రైజ్ ఘన విజయం తర్వాత పుష్ప 2కి విపరీతమైన క్రేజ్ వచ్చిందని.. ఆ సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయని బండి సంజయ్ తెలిపారు. అలాంటి సమయంలో ఏర్పాటు చేసిన ఈవెంట్‌కు సరైన ఏర్పాట్లు చేయకపోవడం నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని ఆయన స్పష్టం చేశారు. ఈ నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని చెప్పారు. ఈ ఘటనలో అల్లు అర్జున్‌ను నేరస్తుడిగా చూడొద్దని.. ఆయనకు కనీస గౌరవం ఇవ్వాలని హితవు పలికారు. తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన కేసులో అల్లు అర్జున్‌ను ఇవాళ మధ్యాహ్నం చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ప్రత్యక్ష సాక్షి ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా సుమారు రెండు గంటల పాటు అల్లు అర్జున్‌ను పోలీసులు విచారించారు. బన్నీ నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసిన అనంతరం వైద్య పరీక్షల నిమిత్తం చిక్కడపల్లి పీఎస్ నుంచి గాంధీ ఆస్పత్రికి తరలించారు. దీని తర్వాత నాంపల్లి కోర్టుకు తీసుకెళ్లారు. కాగా, అల్లు అర్జున్ అంశంలో చట్ట ప్రకారం ఫాలో అవుతున్నామని పోలీసులు తెలిపారు.



# స్టాక్ మార్కెట్లో ఒడిదుడుకులు

## చివరకు లాభాల్లో ముగిసిన మార్కెట్లు

**ముంబయి,డిసెంబర్ 13తెలుగు వెలుగు:**

తీవ్ర ఒడిదుడుకుల మధ్య చివరకు.. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఉదయం భారీ నష్టాల్లోకి జారుకున్న సూచీలు.. మళ్లీ అంతే బలంగా పుంజుకొన్నాయి. ఉదయం 1100 పాయింట్లకు పైగా నష్టాల్లోకి జారుకున్న సెన్సెక్స్.. చివరికి 840 పాయింట్లు లాభపడడం గమనార్హం. కనిష్ఠాల నుంచి దాదాపు 2 వేల పాయింట్లు పుంజుకొంది. నిఫ్టీ 24,750 ఎగువన ముగిసింది. ముఖ్యంగా ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. సెన్సెక్స్ ఈ ఉదయం 81,212.45 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,289.96) నష్టాల్లో ప్రారంభమైంది. ఒకానొక దశలో 1,129 పాయింట్లు పతనమై 80,082.82 వద్ద కనిష్ఠాన్ని తాకింది. కొనుగోళ్ల మద్దతుతో మధ్యాహ్నం ట్రేడింగ్ సెషన్‌లో పుంజుకున్న సూచీ లాభాల బాట పట్టింది. ఇంట్రాడేలో 82,213.92 వద్ద గరిష్ఠాన్ని తాకింది. అలా చివరకు 843 పాయింట్ల లాభంతో 82,133.12 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఒకానొక దశలో 380 పాయింట్లు కుంగి 24,180.80 కనిష్ఠాన్ని తాకింది. చివరకు 219.60 వద్ద లాభంతో 24,768.30 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.79గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ తప్ప మిగిలిన అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73.94 డాలర్లు, బంగారం ఔన్సు 2,688 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి.




# రైతు సమస్యలపై నిలదీస్తే అరెస్టులా?

## మండిపడ్డ మాజీమంత్రి వెల్లంపల్లి

**విజయవాడ,డిసెంబర్13తెలుగు వెలుగు:**

రైతుల సమస్యలపై నిలదీస్తే ..అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. రైతులకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరంలో జిల్లా కలెక్టరుకు వినతిపత్రం ఇవ్వడానికి శాంతియుతంగా వెళ్లేందుకు సిద్ధమైన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి డిప్యూటీ మేయర్లు అవుతూ శైలజ రెడ్డి బెల్లం దుర్గ మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావును, అసిఫ్ ను విజయవాడ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ఏదైతే ఉందో ? రైతులకు 20 వేల రూపాయలు ఇస్తామని ఇచ్చిన మాటను తప్పిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తలపెట్టిన శాంతియుత కార్యక్రమాన్ని అక్రమంగా అడ్డుకోవడం సబబు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా కలెక్టర్ కు వినతి ఇవ్వడం తప్పా అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ సూపర్ సిక్స్ అని ప్రజలకు ఒక క్రికెట్ సిక్స్ ఇచ్చిన కుటమి ప్రభుత్వానికి ప్రజలు రానున్న రోజులు సరైన రీతిలో బుద్ధి చెప్తారు అని వెల్లంపల్లి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇదిలావుంటే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కలెక్టర్ కి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తున్న ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ ని నడిరోడ్డుపై పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం వినతిపత్రాన్ని ఇవ్వడానికి బయలుదేరిన అవినాష్‌ను మరికొందరు వైసిపి నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ పోలీసుల తీరును తప్పుబట్టారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలు తగవని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలవడం తప్పా అంటూ పోలీసులను నిలదీశారు. తమను ఎక్కడకు తీసుకెళుతున్నారో పోలీసులు సమాధానం చెప్పాలని అడిగారు.



# అల్లు అర్జున్ అరెస్ట్ అప్రజాస్వామికం

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫలం అన్న రాజాసింగ్

**హైదరాబాద్,డిసెంబర్13తెలుగు వెలుగు:**

అల్లు అర్జున్ అరెస్ట్‌పై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు. అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం అన్యాయమని ట్వీట్ చేశారు. 'థియేటర్ వద్ద జరిగిన విషాదకర తొక్కిసలాట ఘటన పోలీస్ శాఖ స్పష్టమైన వైఫల్యాన్ని సూచిస్తోంది. జాతీయ అవార్డును సాధించిన అల్లు అర్జున్ తప్పు ఏమీ లేదు. అల్లు అర్జున్ తన విజయాలతో తెలుగు రాష్ట్రాలకు ఎనలేని గర్వం తెచ్చారు. సంబంధం లేని విషయంలో అతడిని బాధ్యుడిని చేయడం అన్యాయం, అసమంజసం. జనాలను నియంత్రంచడంలో లోపాలను పరిష్కరించడానికి బదులుగా, సెలబ్రిటీలను లక్ష్యంగా చేసుకోవడం పరిపాలన వైఫల్యాన్ని సూచిస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రజలను కాపాడాల్సిన బాధ్యత కలిగిన వారిని ఈ ఘటనకు బాధ్యులను చేయాలి. అల్లు అర్జున్ సేవలను గుర్తించి, అతడికి తగిన గౌరవం ఇవ్వాలి. అతడిని నేరస్థుడిలా ట్రీట్ చేయడం మంచిది కాదు' అంటూ రాజా సింగ్ ట్వీట్ చేశారు. కాగా, ప్రస్తుతం గాంధీ ఆస్పత్రిలో అల్లు అర్జున్‌కు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ వైద్య పరీక్షలు ముగిసిన తరువాత నాంపల్లి కోర్టులో హాజరు పరచనున్నారు. కోర్టు తీర్పు మేరకు అల్లు అర్జున్‌ను రిమాండ్‌కు తరలించనున్నారు.



# స్వర్ణాంధ్ర విజన్-2047 ఆవిష్కరణ

**అమరావతి,డిసెంబర్ 13 తెలుగు వెలుగు:**

స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు. పెద్దఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి దాదాపు 25 వేల మంది హాజరయ్యారు. అంతకుముందు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో స్వర్ణాంధ్ర ఏ 2047 పై ఏర్పాటు చేసిన స్టాల్‌లను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రులు సందర్శించారు. ఈ నేపథ్యంలో విజయవాడ నగరంలో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. స్వర్ణాంధ్ర 2047 పది సూత్రాలు.. పేదరికంలేని సమృద్ధికరమైన అవకాశాలు అందించే అద్భుత ఆవిష్కరణలు, వినూత్న ఆలోచనలకు నైపుణ్యాలకు కేంద్రంగా రానున్న రోజుల్లో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఆవిష్కృతమయ్యేలా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చి దిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం రూపొందించిన పది సూత్రాలు స్వర్ణాంధ్రకు మార్గదర్శకాలు. పేదరికం లేని సమాజం, ప్రతి కుటుంబానికి అవసరమైన వనరులు సమకూర్చడం, ఎదిగేందుకు అవకాశాలు కల్పించడం ఈ సూత్రం ప్రధాన లక్ష్యం. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేలా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్.. అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ ముఖ్య ఉద్దేశం. ఉద్యోగ, ఉపాధి కల్పనతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేసేలా స్వర్ణాంధ్ర విజన్ రూపొందించారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి, ఇంటింటికీ నీటి భద్రత, రైతు - వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్), శక్తి మరియు ఇంధనాల వ్యయ నియంత్రణ, అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో స్వచ్ఛాంధ్ర, అన్ని దశలలో సమగ్ర సాంకేతికత వంటి 10 సూత్రాలతో విజన్ 2047 రూపొందించారు. స్వచ్ఛాంధ్ర స్టాల్ వద్ద సీఎం చంద్రబాబు ఛలోక్తులు విసిరారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన ఆలోచనలు ఉండాలని సూచించారు. పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారంటూ విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. మహిళా రైతులతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మహిళా ఆర్థికాభివృద్ధికి అందుతున్న తోడ్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్‌ను 10సూత్రాలతో ముఖ్యమంత్రి



చంద్రబాబు ఆవిష్కరించారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజలు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఆక్వా ఉత్పత్తుల రవాణాలో ఇబ్బందులు పరిష్కరించాలని ఆక్వా రైతులు కోరారు. మహిళా ఆర్థికాభివృద్ధికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటామని డ్వాక్రా మహిళ సుహాసిని అన్నారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజన్ స్వర్ధాంధ్ర 2047పై ప్రత్యేక వీడియో విడుదల చేశారు.

**ట్రాఫిక్ ఆంక్షలు..**

స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమానికి శుక్రవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రజలు, అధికారులు తరలివచ్చిన నేపథ్యంలో విజయవాడలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ట్రాఫిక్ మళ్లిస్తున్నట్లు నగర ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. విజయవాడలోకి భారీ వాహనాలు రాకుండా నగరం వెలుపల నుంచే వాటి రాకపోకలను నియంత్రించనున్నట్లు తెలిపారు. విశాఖపట్నం నుంచి చెన్నై వెళ్లే వాహనాలను హనుమాన్ జంక్షన్, గుడివాడ, పామర్రు అవనిగడ్డ మీదుగా మళ్లించనున్నట్లు చెప్పారు. చెన్నై-హైదరాబాద్ వెళ్లే వాహనాలను మేదరమెట్ల, అద్దంకి, పిడుగురాళ్ల, నడికుడి, నల్గొండ మీదుగా హైదరాబాద్‌కు మళ్లించనున్నట్లు ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.

# తెలంగాణ తల్లి రూపాన్ని ఏలా మార్చుతారు

## తెలంగాణ తల్లిపై సీఎం గెజిట్ ఇవ్వడం దారుణం : కవిత

**హైదరాబాద్, డిసెంబర్ 13 తెలుగు వెలుగు:**



తెలంగాణ తల్లి రూపాన్ని ఎలా మారుస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఉద్యమంలో స్ఫూర్తి నింపిన రూపాన్ని విగ్రహంగా మలుచుకున్నామని చెప్పారు. తెలంగాణ తల్లిపై రేవంత్ రెడ్డి సర్కార్ గెజిట్ ఇవ్వడం దారణమన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం కూడా భరతమాత విగ్రహంపై గెజిట్ ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారి విగ్రహాలు పెట్టుకున్నామని, జీవో ఇస్తేనే వారి విగ్రహాలు పెడతామా అని ప్రశ్నించారు. ప్రజలను అవమానించేలా తెలంగాణ తల్లి జీవో ఇచ్చారన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రయోజనాలే ముఖ్యమని, ప్రజలు కాదన్నారు. ఆ పార్టీది తెలంగాణ వాదం కాదని, కాంగ్రెస్ వాదమని విమర్శించారు. మీరు ముమ్మాటికీ కాంగ్రెస్ వాదులే తప్ప తెలంగాణ వాదులు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వాళ్లకు ఓట్లు ఉన్నప్పుడే తెలంగాణ ప్రజలు గుర్తుకు వస్తారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ ఎందుకుని ప్రశ్నిస్తున్నారని, ఇందిరాగాంధీ, సోనియా, రాహుల్ కూడా బతుకమ్మ ఆడారన్నారు. బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించామని చెప్పారు. జీవో కూడా విడుదల చేశామని గుర్తుచేశారు. ఎన్ని కేసులు పెట్టినా ఊరూరా తెలంగాణ తల్లిని నిలుపుకుంటామన్నారు. కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. బతుకమ్మని అవమానించేలా మాట్లాడిన మంత్రులపై ఏం చర్యలు తీసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహంలో బతుకమ్మని తొలగించి చెయ్యిగుర్తు పెట్టారని ఆరోపించారు.

# వైసీపి నాయకుడు అవినాష్‌రెడ్డి అరెస్టు

**అమరావతి,డిసెంబర్ 13 తెలుగు వెలుగు:**

కడప పార్లమెంట్ సభ్యుడు, వైసీపీ నాయకుడు అవినాష్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. సాగు నీటి సంఘాల ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలోని పలు మండలాలలో వైసీపీకి చెందిన రైతులకు నో డ్యూస్ ఇవ్వడం లేదని ఆరోపిస్తూ రైతులతో పాటు అవినాష్ రెడ్డి వేముల తహసీల్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ అప్పటికే టీడీపీకి చెందిన రైతులు ఉండడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ముందుజాగ్రత్తగా పోలీసులు అవినాష్ రెడ్డిఅదుపులోకి తీసుకొని వేముల పోలీస్‌స్టేషన్‌కు అక్కడి నుంచి పులివెందులకు తరలించారు. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తున్న రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడంతో సాగునీటి సంఘాల ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని భావించి రైతులకు నో డ్యూస్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులు వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు వేయడానికి వస్తే పరాభవం ఎదురవుతుందనే భయంతో పోలీసులను అడ్డుపెట్టుకుని దద్దమ్మ రాజకీయాలు ఆడడం సిగ్గుగా లేదాని ప్రశ్నించారు. అధికారులను అడ్డం పెట్టుకొని తప్పుడు రాజకీయాలు చేయడం క్షమించరాని తప్పని పేర్కొన్నారు . ఎన్నికల్లో పోటీ చేసే ఉద్దేశం లేకపోతే సాగునీటి సంఘాలకు నామినేటెడ్ పదవుల మాదిరి చేసుకుంటే సరిపోయేదని. ఈ మాత్రం దానికి ఎన్నికలని పేరు పెట్టడం దేనికని ప్రశ్నించారు. ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని వెల్లడించారు.



# మాజీ ఎమ్మెల్యేతో సహా నలుగురికి ఈడీ నోటీసులు

**హైదరాబాద్, డిసెంబర్ 13 తెలుగు వెలుగు:**

భూదాన్ భూముల వ్యవహారంలో ఓ మాజీ ఎమ్మెల్యే సహా నలుగురుకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు రావాలంటూ అందులో పేర్కొంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్‌కుమార్‌ను ఈడీ ఇప్పటికే విచారించిన విషయం తెలిసిందే. తాజాగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేతోపాటు వంశీరాం బిల్డర్స్ సుబ్బారెడ్డి, మరో ఇద్దరికి నోటీసులు ఇచ్చింది. ఐఏఎస్ అమోయ్‌కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పిగ్లీపూర్ రెవెన్యూ పరిధిలోని 17వ సర్వే నంబర్‌లో 386 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొంత అన్యాక్రాంతమైనట్టు ఆరోపణలు వచ్చాయి. ఇదే సర్వేనంబర్‌లోని ప్రైవేట్ భూమి 26 ఎకరాల్లో మెరుగు గోపాల్ యాదవ్ వెంచర్ వేసి సీలింగ్ ల్యాండ్‌ను కూడా కలుపుకున్నాడు. అయితే తమ భూమిలో గోపాల్ యాదవ్ వెంచర్ వేశాడని పలువురు రైతులు ఆరోపిస్తూ అప్పటి కలెక్టర్ అమోయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. తాతల కాలం నుంచి సాగుచేసుకుంటున్నామని, తమ పేరిట పట్టాలు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లినా ఆయన పట్టించుకోలేదు. దీనిపై మీడియాలో కథనాలు రావడంతో ఈ వ్యవహారంపై నిగ్గుతేల్చేందుకు ఈడీ రంగంలోకి దిగింది.



# ప్రజావాణికి మొత్తం 441 దరఖాస్తులు

## అర్జీలు స్వీకరించిన ప్రత్యేకాధికారి దివ్య

**హైదరాబాద్,డిసెంబర్ 13తెలుగు వెలుగు:**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 441 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 110, మైనార్టీ సంక్షేమ శాఖ సంబంధించి 76, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 71, విద్యుత్ శాఖ కు సంబంధించి 57, హోం శాఖ కు సంబంధించి 23, ఇతర శాఖలకు సంబంధించి 104 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.





# ఫోన్ లాక్కున్నందుకు కత్తితో పొడిచిన స్టూడెంట్

**లక్నో, డిసెంబర్ 13 తెలుగు వెలుగు:**

కాలేజీకి మొబైల్ ఫోన్లు తెచ్చిన విద్యార్థుల నుంచి టీచర్ వాటిని స్వాధీనం చేసుకున్నాడు. ఒక జూనియర్ ఇంటర్ విద్యార్థి దీనిపై కక్షగట్టాడు. మూడు రోజుల తర్వాత కత్తితో దాడి చేసి ఆ టీచర్‌ను పొడిచాడు. తీవ్రంగా గాయపడిన ఆయన మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మిహిన్‌పూర్వాలోని నవయుగ్ ఇంటర్ కాలేజీలో మొబైల్ ఫోన్లు నిషేధించారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల కిందట ఇంగ్లీష్ టీచర్ రాజేంద్రప్రసాద్ క్లాస్‌లో విద్యార్థులను చెక్ చేశాడు. మొబైల్ ఫోన్లు తెచ్చిన వారి నుంచి వాటిని స్వాధీనం చేసుకున్నాడు. ఆ తర్వాత మొబైల్ ఫోన్లను ఆ విద్యార్థులకు తిరిగి ఇచ్చేశాడు. కాగా, ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ చర్యపై కొందరు విద్యార్థులు ఆగ్రహించారు. గురువారం ఒక స్టూడెంట్ క్లాస్‌లో ఆ టీచర్‌పై కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆ టీచర్‌ను తొలుత స్థానిక ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం జిల్లా మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. మరోవైపు తనను కత్తితో పొడిచిన విద్యార్థికి మరో ఇద్దరు సహకరించినట్లు ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ ఆరోపించాడు. ఆయన కుటుంబం ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యార్థి దాడికి వినియోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. మిగతా ఇద్దరు విద్యార్థుల పాత్రపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



# తమిళనాడులో అగ్ని ప్రమాదం

## ఏడుగురు మృతి

**చెన్నై, డిసెంబర్ 13 తెలుగు వెలుగు:**

తమిళనాడులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దిండిగల్ జిల్లా గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గురువారం అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. ఆసుపత్రిలో చిక్కుకుపోయిన రోగులను రక్షించి ఇతర ఆసుపత్రులకు తరలించారు. పొగ కారణంగా స్పృహ కోల్పోయిన కొందరు సిబ్బందిని సైతం రక్షించి చికిత్స నిమిత్తం వేరే ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో ఓ బాలుడు కూడా ఉన్నట్లు తెలిసింది. మెడికల్ ఫెసిలిటీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# బేగంబజార్‌లో దారుణ ఘటన

## భార్యా కుమారుడి హత్య..ఆపై ఆత్మహత్య

**హైదరాబాద్,డిసెంబర్ 13తెలుగు వెలుగు:**

బేగంబజార్ పోలీస్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఓ భర్త తన భార్య గొంతు కోసి, కుమారుని గొంతు నులిమి హత్య చేశాడు. ఆపై అతను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దారుణాన్ని మరో కుమారుడు చూశాడు. తల్లిని, తమ్ముణ్ణి చంపుతున్న సమయంలో భయాందోళనకు గురైన పెద్ద కుమారుడు తప్పించుకున్నాడు. సమాచారం తెలుసుకున్న బేగంబజార్ పోలీసులు క్లూస్ టీంతో సంఘటన ప్రదేశానికి చేరుకుని.. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. హత్యలకు పాల్పడి, ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి మహమ్మద్ సిరాజ్ అలీ, భార్య హేలియ, కుమారుడు హైజాన్.. కుటుంబంలో భార్య, భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సిరాజ్ భార్య, కొడుకుని హత్య చేసిన తర్వాత సూసైడ్ నోటు రాసి ఉరి వేసుకున్నాడు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన సిరాజ్ కుటుంబం.. బ్రతుకు దేరువు కోసం నగరానికి వచ్చారు. ఈ ఘటనకు కారణం తెలియరాలేదు. కాగా సూసైడ్ నోటులో ఏం రాశాడో తెలియదు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. అతను యూపి నుంచి వచ్చి ఇక్కడ సెటిల్ అయ్యాడని తెలుస్తోంది. అలాగే హైదరాబాద్ మియాపూర్‌లో విషాదం చోటు చేసుకుంది. నాగలక్ష్మి అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య చేసుకుంది. ఆన్ లైన్‌లో గుర్తు తెలియని మందు ఆర్డర్ చేసుకుని.. సేవించి ఆత్మహత్య చేసుకుంది. కాగా ఇటీవలే నాగలక్ష్మికి వివాహమైంది. ఆమె ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# జమిలీకి జై...త్వరలో పార్లమెంట్‌కు బిల్లు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

బీజేపీ ఎజెండాలో ప్రధానమైన వన్ నేషన్ -వన్ ఎలక్షన్ కు సంబంధించి మరో ముందడుగు పడిం ది. వీటికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల ముసాయిదా బిల్లులను ప్రవేశ పెట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాల సమాచారం. దీంతో కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యం లో 13,14 తేదీల్లో తప్పనిసరిగా సభకు హాజరు కావాలని తమ ఎంపీలకు బీజేపీ, కాంగ్రెస్ విప్ జారీ చేశాయి. జమిలి ఎన్నికలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతోన్న వేళ, దీనిపై ఏకాభిప్రాయం సాధిం చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్ల మెంటరీ కమిటీ (జేపీసి)కి ఈ బిల్లును సిఫార్సు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు తెలుస్తోంది. దీని ద్వారా వివిధ రాష్ట్రాల శాసనసభ స్పీకర్లతోనూ సంప్రదింపులు జరిపేందుకు ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నట్టు సమాచారం. దీంతోపాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు , అన్ని భాగస్వామ్య పక్షాల కు అవకాశం కల్పించనున్నట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పార్లమెంట్ నుంచి పంచాయతీ వరకు అన్ని ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించడంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో రూపొందించిన నివేదికను భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఈ ఏడాది మార్చిలో అందించారు. అనంతరం కోవింద్ కమిటీ ఇచ్చిన సిఫార్సులకు కేంద్ర మంత్రివర్గం ఈ సెప్టెంబరు లోనే పచ్చజెండా ఊపింది. తాజా పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లులను




పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని భావిస్తోన్న ప్రభుత్వం, తాజాగా కేంద్ర కేబినెట్‌లో ఆమోద ముద్ర వేసింది. దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల ప్రతిపాదనలను 30 కి పైగా పార్టీలు సమర్ధించగా, కాంగ్రెస్ సహా 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ ప్రతిపాదన ఆచరణాత్మకమైనది కాదని కాంగ్రెస్ పేర్కొంటోంది. తమ పార్టీ జమిలి ఎన్నికలకు మద్దతు ఇవ్వడం లేదని , ప్రజాస్వామ్య మనుగడ సాగించాలంటే ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఎన్నికలు నిర్వహించాలని వాదిస్తోంది.

# పబ్‌లు, బార్లలో మైనర్లకు అనుమతి లేదు

## ఈవెంట్స్‌లో సీసీ కెమెరాలు తప్పనిసరి

## వేడుకల్లో అశ్లీల నృత్యాలపై నిషేధం

## రాత్రి 10 తర్వాత లౌడ్ స్పీకర్లు బ్యాన్

## న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు విధించారు. న్యూ ఇయర్ ఈవెంట్ నిర్వాహకులకు పోలీసులు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ఈవెంట్స్‌లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. వేడుకల్లో అశ్లీల నృత్యాలపై నిషేధం విధించారు. ఔట్‌డోర్‌లో రాత్రి 10 తర్వాత లౌడ్ స్పీకర్లు బ్యాన్ చేశారు. పబ్‌లు, బార్లలో మైనర్లకు అనుమతి లేదని హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. పార్టీల్లో డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని.. హైదరాబాద్ పోలీసులు వార్నింగ్ ఇచ్చారు. తాగి వాహనం నడిపితే 10 వేలు జరిమానా, 6 నెలలు జైలు శిక్ష తప్పదని స్పష్టం చేశారు. మైనర్లు వాహనం నడిపితే యజమానిపైనా కేసు నమోదు చేస్తామన్న పోలీసులు.. ర్యాష్ డ్రైవింగ్‌పై వెహికల్ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే.. చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



# ఐఐటీ స్కాలర్‌పై ఏసీపీ అఘాయిత్యం

**లక్నో,డిసెంబర్ 13 తెలుగు వెలుగు:**

ఆమె ఐఐటీ రిసెర్చ్ స్కాలర్. సైబర్‌క్రైమ్, క్రిమినాలజీపై అధ్యయనం చేస్తున్నది. ఇందులో భాగంగా ఏసీపీతో పరిచయం ఏర్పడింది. అదనుగా తీసుకున్న పోలీస్ అధికారి పెండ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెను లోబర్చుకున్నారు. అనంతరం మాటమార్చడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో అతడిని విధుల నుంచి తప్పించిన సీపీ.. విచారణ కోసం అడిషనల్ డీసీపీ నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేశారు. బాధితురాలు ఐఐటీ కాన్పూర్‌లో పీహెచ్‌డీ చేస్తున్నది. సైబర్‌క్రైమ్, క్రిమినాలజీపై అధ్యయనం చేస్తున్నది. ఇందులో భాగంగా కాన్పూర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ మహమ్మద్ మోహిసిన్ ఖాన్‌తో పరిచయం ఏర్పడింది. కొంతకాలం తర్వాత ఇద్దరిమధ్య సాన్నిహిత్యం పెరిగింది. ఆమెను ప్రేమలోకి దించిన ఏసీపీ.. తన భార్యకు విడాకులు ఇచ్చి ఆమెను పెండ్లి చేసుకుంటానని నమ్మించాడు. మాయమాటలు చెప్పి ఆమెపై అఘాయిత్యానికి ఒటిగట్టాడు. అనంతరం ఇచ్చిన మాటను తప్పడంతో మోసపోయానని గ్రహించిన ఆమె నగర పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో డీసీపీ అంకితా శర్మ, ఏడీసీపీ అర్చన సింగ్ నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేశారు. దీంతో వారు కాన్పూర్ ఐఐటీలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా బాధితురాలు చెప్పిన దాంట్లో నిజం ఉందని తేలడంతో సీపీ అఖిల్ కుమార్‌కు నివేదిక అందించారు. దీంతో ఏసీపీపై అత్యాచారం సహా తీవ్రమైన సెక్షన్ల కింద ఏసీపీపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అతడిని విధుల నుంచి తప్పించి డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు.



# జగదీప్ ధన్‌కడ్, మల్లిఖార్జున్‌ఖర్గేల మధ్య మాటల యుద్ధం

మొదటి పేజీ తరువాయి

రాజ్యసభలో ఇవాళ గందరగోళం నెలకొన్నది. చైర్మన్ జగదీప్ ధన్‌కడ్.. ప్రతిపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గే మధ్య మాటల యుద్ధం సాగింది. అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. వాయిదా తీర్మానాలను స్వీకరించాలని విపక్షాలు కోరాయి. ఆ సమయంలో చైర్‌లో ఉన్న ధనకడ్ మాట్లాడుతూ.. గడిచిన 30 ఏండ్లలో ఎన్ని సార్లు రూల్ 267 వాడారో తనకు తెలుసు అన్నారు. మీ విజ్ఞతకే ఈ విషయాన్ని వదిలి వేస్తున్నట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో రూల్ 267 కింద వాయిదా తీర్మానాలను ఇచ్చినట్లు ధన్‌కడ్ పేర్కొన్నారు. విపక్షాలు పట్టుపట్టడంతో.. చైర్మెన్ ధన్‌కడ్ సీరియస్ అయ్యారు. నేను రైతు బిడ్డను, నేను ఎటువంటి బలహీనతను ప్రదర్శించబోనని ధన్‌కడ్ తెలిపారు. ఈ దేశం కోసం ప్రాణాలిస్తాను, ఓ రైతు బిడ్డ ఎలా ఈ స్థానంలో కూర్చున్నారన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. మీ వెకిలి చేష్టలు అందరికీ తెలుసు అని, నేను చాలా ఓపిక పట్టాను, కానీ నేటి రైతు కేవలం పంటపొలాలకే పరిమితం కాదు అని అన్నారు. రూల్స్‌ను చదువుకోవాలని, ఒకవేళ మోషన్ మూవ్ చేస్తే అది 14 రోజులు పడుతుందన్నారు. మీరు టైం తీసుకుని వచ్చి చర్చించండి, లేదంటే నేనే మీవద్దకు వచ్చి చర్చిస్తానన్నారు.

# ఎర్రకోటను అప్పగించాలని మొఘల్ వారసుల పిటిషన్

## పిటిషన్‌ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ,డిసెంబర్13తెలుగు వెలుగు:**

ఎర్రకోటను తమకు అప్పగించాలని కోరుతూ మొఘల్ వారసులు వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఎర్రకోటను తమ పూర్వీకులు నిర్మించారని, దానిని ప్రభుత్వం తమకు ఇచ్చేయాలంటూ మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 మునిమనుమడి భార్య సుల్తానా బేగం ఢిల్లీ హైకోర్టులో 2021లో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు దానిని కొట్టివేసింది. గతంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ తమ పూర్వీకుల నుంచి అక్రమంగా తీసుకున్న ఎర్రకోటను తమకు అప్పగించాలని అందులో పేర్కొన్నారు. మొదటి స్వాతంత్ర్య యుద్ధం అనంతరం మొఘలుల ఆస్తులు, ఎర్రకోట వంటి కట్టడాలను బ్రిటిష్ వారు ఆక్రమించుకున్నారని, దీంతో దేశం విడిచి వెళ్లిపోయిన నాటి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 1862లో మృతి చెందినట్లు పిటిషన్‌లో తెలిపారు.వారు నిర్మించిన ఎర్రకోటను ప్రభుత్వం ఆక్రమించుకుందని పేర్కొన్నారు. తమ ఆస్తిని తిరిగి ఇప్పించాలని కోరారు. ఆస్తిని తమకు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకుంటే అందుకు పరిహారం ఇప్పించాలని కోరారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం... ఆమె అప్పీల్‌ను తోసిపుచ్చింది.



# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిశారు. ఈ సంధర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం చొరవ చూపాలని సీఎం ప్రత్యేకంగా కేంద్రాన్ని కోరారు. రాజస్థాన్ పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. ప్రధానంగా తెలంగాణ నిధులు, రైల్వే ప్రాజెక్ట పూర్తి, పలు అంశాలపై సీఎం రేవంత్ సుధీర్ఘ చర్చలు జరిపారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ కాగా, పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చించారు. అందులో కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, వికారాబాద్ %-% కృష్ణ స్టేషన్ల మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలుమార్గం నిర్మించాలని కోరారు.అనంతరం కేంద్ర ఆర్ధిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ కాగా కీలక అంశాలపై చర్చ సాగింది. వెనక బడిన జిల్లాలకు పునర్విభజన చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను వెంటనే తెలంగాణకు విడుదల చేసేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. నాలుగేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణం విడుదల చేయాలన్నారు. ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లను ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పించాలని కేంద్రాన్ని కోరారు.విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుండి ఏకపక్షంగా రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్ష ఆదేశాల పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు సీఎం. అలాగే ఈ విషయంలో మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రాన్ని కూడా సీఎం అందజేశారు. అయితే కేంద్రాన్ని సీఎం కోరగా, సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా తెలంగాణ పట్ల వివక్షత చూపకుండా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన అందేలా చూడాలని సీఎం కోరారు. సీఎం వెంట తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కూడా భేటీలలో పాల్గొని తమ వాణి వినిపించారు.

# తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

## తగ్గిన ఉష్ణోగ్రతలు.. వణుకుతున్న జనం

**హైదరాబాద్,డిసెంబర్ 13తెలుగు వెలుగు:**

తెలుగు రాష్ట్రాలనూ మంచు ముంచేస్తోంది. చలితీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. అటు దట్టమైన మంచుతో వాహనాలు, విమానాల రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా పొగ మంచు కురుస్తోంది. పొగమంచుతో విమానాల రాకపోకలపై ప్రభావం పడుతోంది. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ వెళ్లే విమానాలు ఆలస్యం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పొగమంచు ప్రభావం రోజురోజుకీ ఎక్కువవుతోంది. ఇక మంచు ఎక్కువగా ఉండటంతో విమానాల రాకపోకలకు సైతం ఆటంకం కలుగుతోంది. ఆదిలాబాద్, అల్లూరి జిల్లాల్లో కనిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు రాష్ట్రాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. అటు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో అత్యల్పంగా 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఉత్తర, ఈశాన్య భారతం మీదుగా వీస్తున్న గాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులను చలి వణికిస్తోంది. రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా జిల్లా వ్యాప్తంగా మంచు కమ్మేసింది. ఆదిలాబాద్‌లో కనిష్ఠంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. చలికి తోడు గాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్‌లో చలిపంజా విసురుతోంది. దీంతో నగర వాసులు బయటకు వచ్చేందుకు వణుకుతున్నారు.. ఉదయం 9 దాటినా చలి తీవ్రత కొనసాగుతోంది.



# జూన్ 15న నీట్ పీజీ పరీక్ష

## నీట్ పీజీ 2025 పరీక్ష తేదీ ప్రకటన

**న్యూఢిల్లీ,డిసెంబర్13తెలుగు వెలుగు:**

దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్టాత్మక మెడికల్ విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు నిర్వహించే నీట్ పీజీ పరీక్ష 2025 తేదీని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రకటించింది. వచ్చే ఏడాది జూన్ 15వ తేదీన నీట్ పీజీ 2025 పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు నేషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు తన ప్రకటనలో పేర్కొంది. ఆ పరీక్షకు హాజరుకావాలనుకునే వారు వచ్చే ఏడాది జులై 31వ తేదీ నాటికి ఇంటర్న్‌షిప్ పూర్తి చేయాల్సి ఉంటుందని ఎన్‌బీఈ స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా సుమారు 52 వేల పీజీ సీట్లు ఉన్నాయి. వీటి కోసం సుమారు 2 లక్షల మంది ఎంబీబీఎస్ విద్యార్థులు పోటీపడుతున్నారు. మరోవైపు మెడికల్ విద్యా సంస్థల్లో జడలు విప్పుకొన్ని విలయతాండవం చేస్తున్న ర్యాగింగ్ భూతాన్ని అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, 2021లో జారీ చేసిన నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని దేశంలోని అన్ని వైద్య కళాశాలలను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆదేశించింది. సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) డిసెంబర్ 2024 పరీక్ష నేడు జరగనుంది. ఇప్పటికే ఈ పరీక్ష నిర్వహణకు సంబంధించి సీబీఎస్సీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. వెబ్‌సైట్‌లో అడ్మిట్‌కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి అడ్మిట్‌కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సీట్ పరీక్షను ఓఎమ్మార్ ఆధారితంగా నిర్వహించనున్నారు. కాగా సీటెట్ పరీక్ష ప్రతి యేట రెండుసార్లు జరుగుతుందన్న సంగతి తెలిసిందే. ఈ పరీక్ష మొత్తం రెండు పేపర్‌లకు ఉంటుంది. మొదటి పేపర్ ఒకటి నుంచి ఐదు తరగతులకు బోధించాలనుకునే వారికి నిర్వహిస్తారు. రెండో పేపర్? ఆరు నుంచి తొమ్మిదో తరగతులకు బోధించాలనుకునే వారి కోసం నిర్వహిస్తారు. సీటెట్?స్కోర్‌ఖు లైఫ్?లాంగ్ వ్యాలిడిటీ ఉంటుంది. దేశ వ్యాప్తంగా ఉన్న 20 ప్రధాన భాషల్లో ఈ పరీక్షను నిర్వహిస్తారు. సీటెట్ స్కోర్ కేంద్ర ప్రభుత్వం పరిధిలోని పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామకాలకు తప్పనిసరి. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాది మంది సీటెట్ పరీక్షకు హాజరవుతుంటారు.



# మొగుడంపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

**సంగారెడ్డి,డిసెంబర్ 13 తెలుగు వెలుగు:**

సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. డ్రగ్స్ తరలిస్తున్నారన్న సమాచారంతో మొగడంపల్లి మండలం మాడిగి అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఓ లారీ డ్రగ్స్‌ను గుర్తించి వాటిని సీజ్ చేశారు. వాటి విలువ రూ.50 కోట్లు ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఓడరేవు నుంచి వాటిని ముంబైకి తరలిస్తున్నారని తెలుస్తున్నది. పట్టుబడిన డ్రగ్స్‌ను చిరాగ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగా, లారీ డ్రైవర్, క్లీనర్ పరారైన్లు అధికారులు వెల్లడించారు.ఈ తనిఖీల్లో డీఆర్‌ఐ, నార్కొటిక్ డ్రగ్స్ కంట్రోల్, సెంట్రల్ విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డ్రగ్స్‌ను ఎక్కడి నుంచి తీసుకెళ్తున్నారు, దీనివెనక ఎవరున్నారనే విషయమై ఆరాతీస్తున్నారు.



Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690